PRGI Reg No -“APTEL/26/A1193

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి.....
ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 39, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, సోమవారం - 30- మార్చి - 2026 , వెల రూ.5/-

### రష్యా కీలక ఓడరేవుపై ఉక్రెయిన్ పంజా..
## నిలిచిన ఇంధన ఎగుమతులు



ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యాకు మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది

బాల్టిక్ సముద్ర తీరంలో ఉన్న ఈ పోర్టులోని గ్యాస్ టెర్మినల్‌పై జరిగిన దాడితో భారీగా మంటలు

2లో

### అమెరికాతో చర్చలకు సిద్ధం..
## కానీ 5 షరతులు పెట్టిన ఇరాన్



అమెరికా, ఇరాన్ మధ్య గత కొన్ని వారాలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడే సూచనలు

అంతర్జాతీయ మధ్యవర్తిత్వంతో చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇరాన్ ప్రకటన

2లో

## తిరుమలలో శ్రీవారి సర్వదర్శనానికి 8 గంటల సమయం



తిరుపతి: తిరుమల శ్రీవారి దర్శనానికి నిన్న భక్తులు పోటెత్తారు. వారాంతం కావడంతో కొండపై భక్తుల రద్దీ అధికంగా ఉంది. శనివారం (మార్చి 28) ఒక్కరోజే 82,040 మంది భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీ ఆదాయం రూ. 3.18 కోట్లుగా నమోదైంది. అలాగే, 31,606 మంది భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ప్రస్తుతం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 26 కంపార్ట్‌మెంట్లు పూర్తిగా నిండిపోయాయి. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు స్వామివారి దర్శనానికి సుమారు 8 గంటల సమయం పడుతుందని అంచనా.



## అమరావతి బిల్లుపై కేంద్రం ముందడుగు..

- అమిత్ షాతో వెంకయ్య కీలక చర్చ!
- ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే అమరావతి బిల్లుకు మోక్షం కలిగించేలా ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టానికి సవరణ చేయాలి
- రాజధాని విషయంలో భవిష్యత్తులో ఎలాంటి సందిగ్ధతకు తావులేకుండా శాశ్వత పరిష్కారం చూపాలి
- అమరావతికి చట్టపరమైన రక్షణ కల్పించడం ద్వారానే ఇది సాధ్యమవుతుంది

# ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని
## ఏ ఎన్నికలు జరిగినా విజయం తెదేపాదే కావాలి

- తెదేపా కోసం ఎంతోమంది కార్యకర్తలు త్యాగాలు చేశారు
- సామాన్యులను చట్టసభలకు పంపిన పార్టీ
- విజయాలే కాదు.. సంక్షోభాలు, సవాళ్లనూ తెదేపా చూసింది
- ఎన్ని కుట్రలు చేసినా పార్టీని ఎవరూ ఏమీ చేయలేకపోయారు
- “సమర్థంగా పనిచేసే కార్యకర్తలకే పార్టీలో గుర్తింపు ఉంటుంది



అమరావతి: తెదేపా కోసం ఎంతోమంది కార్యకర్తలు త్యాగాలు చేశారని, ఆస్తులు పోగొట్టుకున్నారని ఆ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. విజయాలే కాదు.. సంక్షోభాలు, సవాళ్లనూ తెదేపా చూసిందని చెప్పారు. ఎన్ని కుట్రలు చేసినా పార్టీని ఎవరూ ఏమీ మిగతా..2లో

### రికార్డులు సృష్టించాలన్నా..
## తిరగరాయాలన్నా టీడీపీతోనే సాధ్యం



2లో

- జెండా మోసే కార్యకర్తలే పార్టీకి నిజమైన అధినేతలు
- వారిని కాపాడుకోవడమే తన ప్రథమ కర్తవ్యం
- “ఎన్టీఆర్ తెచ్చిన సంక్షేమ పథకాలు, పాలనా సంస్కరణల గురించి చెప్పాలంటే రోజంతా పడుతుంది
- చంద్రబాబు గారికి 75 ఏళ్లు వచ్చినా, ఆయన పనితీరు 25 ఏళ్ల యువకుడి వేగంతో (స్పీడ్ 25) ఉంటుంది”




## నంద్యాల బ్లడ్ అచ్చుకు మెగా కుటుంబం ఘన సన్మానం



నేటి శుభోదయ నంద్యాలమార్చ్ 29 :నంద్యాల జిల్లా ప్రతినిధి (నాగేంద్ర ):మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో జరిగిన కార్యక్రమంలో నంద్యాల జిల్లాకు చెందిన 'బ్లడ్ అచ్చు'కు అరుదైన గౌరవం దక్కింది. నంద్యాల జిల్లా అంతటా నిరంతరం రక్తదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతగా నిలుస్తున్న అచ్చు సేవలను గుర్తించిన మెగా కుటుంబ సభ్యులు, ఆయన్ని వేదికపై ఘనంగా సన్మానించారు. మెగాస్టార్ చిరంజీవి గారి కుమార్తె సుస్మిత గారు, చిరంజీవి గారి సోదరి డాక్టర్ మాధవి గారు మరియు అఖిలభారత చిరంజీవి యువత అధ్యక్షులు స్వామి నాయుడు గారు స్వయంగా అచ్చుకు అవార్డును అందజేసి అభినందించారు. సేవా దృక్పథంతో నంద్యాల పేరును రాష్ట్రస్థాయిలో నిలబెట్టిన అచ్చును ఈ సందర్భంగా మెగా అభిమానులు మరియు జిల్లా ప్రముఖులు కొనియాడారు.

## తెలుగు ప్రజల గుండెచప్పుడ తెలుగుదేశం పార్టీ

**-గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**-గుడివాడలో ఘనంగా టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**-ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులు అర్పించి... టిడిపి జెండా ఎగరవేసిన ఎమ్మెల్యే**

**-పార్టీ ఆవిర్భావ దినోత్సవం మన ఇంటి పండుగ.**

**-సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్ళ' న్న సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళుతున్నాం**

**-యుగ పురుషుడు ఎన్టీఆర్ లాంటి మహనీయుల స్ఫూర్తితో సాగుతున్నాం**

గుడివాడ మార్చి 29( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) తెలుగు ప్రజల గుండెచప్పుడు తెలుగుదేశం పార్టీ అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.పార్టీ ఆవిర్భావ దినోత్సవం అంటే మన ఇంటి పండుగ అని ఆయన పేర్కొన్నారు.గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము , నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ముందుగా ఎన్టీఆర్ స్టేడియం వద్ద స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే రాము గజమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం టీడీపీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే రాము టిడిపి జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూఎతెలుగువారి ఆత్మగౌరవం, అభ్యున్నతి కోసం పుట్టింది తెలుగుదేశం పార్టీ అన్నారు. సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు అని నినదించిన అన్నా ఎన్టీఆర్ స్ఫూర్తితో తామంతా ముందుకు వెళుతున్నామన్నారు.టీడీపీ ఆవిర్భావం తర్వాతే సమాజంలో అణగారిన, బడుగు, బలహీనవర్గాలకు రాజకీయంగా, సామాజికంగా గుర్తింపు వచ్చిందనీ ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ముందుగా టీడీపీ శ్రేణులకు ఎమ్మెల్యే రాము 44వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నియోజకవర్గ పరిధిలోని సీనియర్ టిడిపి కార్యకర్తలను ఎమ్మెల్యే రాము, పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, గోర్జి సత్యనారాయణ,గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు,నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు,రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి,కార్పొరేషన్ డైరెక్టర్లు సాయన పుష్పావతి,మజ్జాడ నాగరాజు, గుడివాడ,గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్లు చాట్రగడ్డ రవికుమార్, పొట్లూరి రవి,పార్టీ నాయకులు సాంబశివరావు, యార్లగడ్డ సుధారాణి,తెలుగు మహిళలు, తెలుగు యువత, పార్టీ అనుబంధం విభాగాల నాయకులు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ 44 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులకు ఘనంగా సన్మానం



నేటి శుభోదయ, చిత్తూరు జిల్లా నగిరితెలుగుదేశం పార్టీ నేడు ఆవిర్భావం రోజున పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి పార్టీకి వెన్నంటే ఉన్న సీనియర్ నాయకులను నగిరి శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ గాలి భాను ప్రకాష్ గారు నగిరి పట్టణ నడిబొడ్డున ఎన్టీఆర్ సర్కిల్ నందు ఏర్పాటు చేసిన స్టేజి నందు ప్రత్యేక ఆహ్వానం పలికి వారికి సన్మానం చేశారుపార్టీ కోసం అహర్నిశలు పాటుపడిన నాయకులను కార్యకర్తలను పార్టీ మరిచిపోదని గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ గారు కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉంటారని కష్టాల్లో ఉన్న ప్రత్యేక కార్యకర్తను ఆదుకుంటారని శ్రీ గాలి భాను ప్రకాష్ గారు తెలిపారుమొదటగా ఎన్టీఆర్ కి పుష్పమాలవేసి ఘన నివాళులు అర్పించారు తదుపరి కేకులు కట్ చేసి అందరికీ పంచారు కార్యక్రమం అనంతరం నగరి పట్టణ పార్టీ కార్యాలయంలో సహపంతి భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారుఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండల అధ్యక్షు, కార్యదర్శులు, కౌన్సిలర్లు రాష్ట్రస్థాయి జిల్లాస్థాయి నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు పెంచాలి

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్**




నే టి శుభోదయ, చిత్తూరు జిల్లా నగిరి: ఈ రోజు నగరి ప్రాజెక్ట్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ యూనియన్ సమావేశం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆ యూనియన్ నాయకులు విజయ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ ప్రభుత్వం చర్చల సందర్భంగా జీతాలు పెంచుతామని చెప్పడం జరిగింది. కానీ ఇంతవరకు స్పందించలేదు . శ్రీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి గుమ్మడి సంధ్యారాణిగారు అంగన్వాడి యూనియన్ నాయకులతో చర్చల సందర్భంగా ప్రధానంగా అంగన్వాడీలకు వేతనాలు పెంపు విషం గౌరవ ముఖ్యమంత్రివర్యులు తోటి మాట్లాడి వేతనాల పెంచడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలియజేశారు. అయినా ఇంత వరకు వేతనాలు పెంచలేదు . అలాగే ప్రభుత్వం ప్రకటించిన గ్రాడ్యుటీకి గైడ్లైన్స్ రూపొందించి అమలు చేస్తామని, పెండింగ్ లో ఉన్న మినీ వర్కర్లను మెయిన్ అంగన్వాడీలుగా చేస్తామని, అంగన్వాడీలకు పిఆర్సి , పీఎఫ్ ఈఎస్ఐ, అమలు చేయడానికి పరిశీలిస్తామని తెలియజేశారు . కాపున ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ కార్యదర్శి వేలన్ అంగన్వాడి వర్కర్స్& హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియుసి అనుబంధం సంఘం నాయకులు కస్తూరి విజయ శివగామి శోభ లక్ష్మి రాజకుమారి పాల్గొన్న అంగన్వాడి నాయకులు.

## కృష్ణాజిల్లావ్యాప్తంగా పోలీసుల మెరుపు దాడులు

**వందమందికి పైగా జూదగాళ్లను అదుపులోకి తీసుకున్న జిల్లా పోలీసులు**

మచిలీపట్నం, మార్చి 29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) జిల్లాలోని వందమందికి పైగా క్రికెట్ బెట్టింగులు, పేకాట శిబిరాలు, కోడిపందాల నిర్వాహకులను కృష్ణాజిల్లా పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు.మచిలీపట్నం, గుడివాడ, అవనిగడ్డ సబ్ డివిజన్... గన్నవరం సర్కిల్ పరిధిలో.... జిల్లా పోలీస్ యంత్రాంగం దాడులు చేపట్టింది. అదుపులోకి తీసుకున్న వారిలో పలువురుపై బైండోవర్ కేసులు పెట్టనున్నట్లు సమాచారం. కొద్దిసేపట్లో పూర్తి వివరాలు వెల్లడించనున్న జిల్లా పోలీసులు.గుడివాడలో ఐదుగురి బైండోవర్. స్థానిక టిడ్కో కాలనీ ప్రాంతంలో గతంలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహించిన ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఐపీఎల్ క్రికెట్లో ఎలాంటి పందేలు జరగకుండా ఉండేందుకు గుడివాడ రూరల్ ఎస్ఐ ఎన్. చంటిబాబు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా కలిపిండి శివ(మషాల శివ), నూకారపు భాను ప్రసాద్, మండాది కనక మహేష్, బోయిన కృష్ణ అజయ్, మామిడి కిరణ్ ను అదుపులోకి తీసు కుని తహసీల్దారు కోర్టులో బైండోవర్ చేశారు. వీరు భవిష్యత్తులో ఎలాంటి క్రికెట్ బెట్టింగ్లు, జూదాలకు పాల్పడకుండా 6 నెలల పాటు సత్ప్రవర్తన కలిగి ఉంటామని వారి నుంచి రూ. లక్ష వ్యక్తిగత పూచీక త్తును తీసుకుని విడుదల చేశారు.

# తెలుగుప్రజలందరికీ తెలుగుదేశంపార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**తెలుగువారి ఆత్మగౌరవాన్ని మలుపు తిప్పిన ఏకైక పార్టీ తెలుగుదేశంపార్టీ!...**

**తెలుగుదేశం స్థాపించి తొమ్మిది నెలల్లోనే!...**

**సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలదృష్టినిఆకర్షించిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు!...**

**తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్!...**



వి.ఆర్.పురం,మార్చి(నేటి శుభోదయ ప్రతినిధి): తెలుగుదేశం పార్టీప్రస్థానం కేవలంఒక రాజకీయ పార్టీ ప్రయాణంమాత్రమే కాదు, అదిఆంధ్రప్రదేశ్ రాజకీయ ముఖచిత్రాన్ని మరియు తెలుగువారిఆత్మగౌరవాన్ని మలుపుతిప్పిన ఒకచారిత్రక ఘట్టం.ఈపార్టీచరిత్రలోని ముఖ్యమైనదశలు మరియు ఘట్టాలు ఇక్కడఉన్నాయని ఆవిర్భావదినోత్సవం ఒకచరిత్రని తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,స్పష్టంచేశారు.ఆదివారం జెండాఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ.టి.సి,ముత్యాల రామారావు, కుమారుడు,ముత్యాల వెంకట సిద్దార్థ,అకాలమరణంపట్ల చింతిస్తూ వారికుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.2నిమిషాలు మౌనం వహించారు. నివాళ్ళర్పించారు.మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో మండలంలో ఉన్న సీనియర్ నాయకులను,ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,మాట్లాడుతూ,పార్టీ ఆవిర్భావం 1982'తెలుగువారి ఆత్మగౌరవ నినాదంవచ్చిందని గుర్తుచేసుకున్నారు.స్థాపన 29 మార్చి1982న హైదరాబాద్‌లోని రామకృష్ణ స్టూడియోస్‌లో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు, పార్టీనిస్థాపించారని ఆయన వివరించారు.అప్పట్లో ఢిల్లీ నాయకత్వంముందు తెలుగు నాయకులు తలవంచుతున్నారనే భావనతో తెలుగువారి ఆత్మగౌరవంపునరుద్ధరించడమే లక్ష్యంగాపార్టీ పుట్టిందని,ఆయన చెప్పారు.చైతన్య రథం ఎన్టీఆర్ గా పాత షెవర్లేవ్యాన్‌ను "చైతన్య రథం"గామార్చిరాష్ట్రవ్యాప్తంగా పర్యటించడంభారతరాజకీయాల్లోనే ఒకసంచలనంగా అభివర్ణించారు.సైకిల్ గుర్తు,తెలుగు ప్రాంతీయతత్వం, సామాజికన్యాయం,ఆర్థిక సరళీకరణ అనే అద్భుతమైన భావాజాలంతో వచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీని ఆయన సూచించారు.తెలుగుదేశం పార్టీ ఒక ప్రభంజనం సృష్టించిందని 1983రికార్డు విజయం సాధించిందని,పార్టీ పెట్టిన కేవలం 9 నెలల్లోనే జనవరి 1983 ఎన్నికల్లోమెజారిటీ సాధించి అధికారంలోకి వచ్చిందని అభిప్రాయం వ్యక్తం చేశారు.నందమూరి తారకరామారావు, ఆంధ్రప్రదేశ్ 10వ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారని ఆ రోజుల్లో అదోచంచలన విజయంగా రాష్ట్ర ప్రజలు,మేధావులు, విద్యావేత్తలు,రాజకీయ విశ్లేషకులు,బావించారని ఆయన అన్నారు.నాడువిప్లవాత్మక పథకాల్లో ముఖ్యంగా 2 కిలో బియ్యం,జనతావస్త్రాలు,పక్కా గృహాలువంటి పథకాలు సామాన్య ప్రజలకు పార్టీని దగ్గర చేశాయని వివరించారు.ప్రజాస్వామ్య పరిరక్షణ 1984 ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు,అమెరికాలో వైద్య చికిత్సలో ఉన్న సమయంలో,నాదెండ్ల భాస్కరరావు తిరుగుబాటుచేసి ముఖ్యమంత్రి అయ్యారని నందమూరి తారకరామారావు తిరిగి వచ్చిప్రజాస్వామ్య పరిరక్షణ యాత్ర చేపట్టారని,ప్రజల మద్దతుతో తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలుచేపట్టారు. ఇది భారత రాజకీయాల్లో ఒక మైలురాయిగా నాడు చెప్పుకోవడం సరికొత్త రికార్డు క్రియేట్ చేసిందన్నారు. చంద్రబాబు నాయుడు యుగం1995 నుండిపార్టీ నాయకత్వ మార్పు జరిగింది. నారా చంద్రబాబు నాయుడు,ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు.హైటెక్ సిటీ & అభివృద్ధి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ఐటీ హబ్‌గా మార్చడంలో ఆయన కీలక పాత్ర పోషించారని ఆయన తెలిపారు.విజన్ 2020 ద్వారా రాష్ట్రాన్ని ఆధునిక బాట పట్టించారనిజాతీయ రాజకీయాలు, యునైటెడ్ ఫ్రంట్ ఎన్.డి.ఏ,ప్రభుత్వాల ఏర్పాటులో"కింగ్ మేకర్ గా"చక్రం తిప్పారని,వివరించారు.రాష్ట్రవిభజన అనంతర సవాళ్లు 2014 - ప్రస్తుతం,నవ్యాంధ్ర నిర్మాణం 2014-2019,రాష్ట్ర విభజన తర్వాత లోటు బడ్జెట్‌తో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు,నారా చంద్రబాబు నాయుడు,ముఖ్యమంత్రి అయ్యారని,అమరావతి రాజధాని నిర్మాణం,పోలవరం పనుల వేగవంతంపై దృష్టిపెట్టారని వివరించారు.ప్రస్తుత ప్రభుత్వం 2024-2029,గత 2024 ఎన్నికల్లో ,తెలుగుదేశం,జనసేన,బి.జె.పి,కూటమి అఖండ విజయం సాధించింది.ప్రస్తుతంరాష్ట్ర పునర్నిర్మాణం మరియు సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం సాగుతోందని,వివరించారు.అమరావతి ఏకైక రాజధాని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మార్చి 28, 2026న ఒక కీలక తీర్మానాన్ని ఆమోదించింది. అమరావతిని రాష్ట్ర ఏకైక శాశ్వత రాజధానిగా గుర్తిస్తూ,2014 విభజన చట్టానికి సవరణ చేయాలని కేంద్రాన్ని కోరిందని చెప్పారు.పోలవరం ప్రాజెక్టు,జలవనరుల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు,కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం పనులను వేగవంతం చేసేందుకు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని అన్నారు.సంక్షేమ పథకాలు,"సూపర్ సిక్స్" హామీల అమలుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు.ముఖ్య ఘట్టాల పట్టిక

1982: పార్టీ స్థాపన

1983: తొలిసారి అధికారంలోకి రావడం (9 నెలల్లోనే)

1984: ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం

1985: స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు (బీసీలకు 34%)

1995: నారా చంద్రబాబు నాయుడు,నాయకత్వం ప్రారంభం

1998: హైటెక్ సిటీ ప్రారంభం (హైదరాబాద్ ఐటీ విప్లవం)

2014: విభజిత ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా చంద్రబాబు

2024: కూటమి చారిత్రక విజయం. ప్రభుత్వం ఏర్పాటు.పార్టీ ఆవిర్భావ దినోత్సవం నేడు మార్చి 29, 2026 తెలుగు దేశంపార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటోంది. ఈసందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో వేడుకలు నిర్వహిస్తున్నారని,ఈ సందర్భంగా అందరికీ తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పాయం రామారావు,మాజీ మండల అధ్యక్షులు బొర్రా నరసింహారావు,మాజీ అధ్యక్షులుఆచంట శ్రీనివాసరావు,జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి,ఎం.పి.టి.సి,వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి,సీనియర్ నాయకులు ముత్యాల రమేష్,మామిడి రాజు,యంగ్ లీడర్ ఈర్ల శ్రీనివాసరావు,సొసైటీ చైర్మన్ గొంది చంద్రయ్య, మాజీ సొసైటీ చైర్మన్ ముత్యాల చంద్ర శేఖర్,రాష్ట్ర ఎస్.టి.సెల్,నాయకులు సవలం రాజేంద్రప్రసాద్,వాణిజ్య విభాగం అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు,మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు పులి సాహెబ్,కోట్ల శ్రీనివాసరావు,నాళ్లారపు సత్యనారాయణ, తదితరులు ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కూటమినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మీకోసం మేమున్నాం సబ్యుల అద్భుత ఆలోచన

**వెనువెంటనే 7 అడుగుల గొడుగులు పంపిణీ!...**

**వెన్నంటిఉన్న దాతలకు పేరు పేరునా కృతజ్ఞతలు!...**

**మేమున్నాం టీఁ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్!...**



వి.ఆర్.పురం,(చర్ల)మార్చి(నేటి శుభోదయ ప్రతినిధి)ప్రతీవారం చర్లలోజరిగే ఆదివారం,సంతలో చిరువ్యాపారులు/ వీధివ్యాపారస్తులు ఎండతాపానికి విలవిలాడిపోవడం,నిలువనీడకు కూడా నోచుకోకపోవడం కడుసోచనీయమని మీకోసం మేమున్నాం సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు. వెంటనే ఈ విషయంపై మీకోసం మేమున్నాం టీం సభ్యుల దృష్టికి వచ్చిన వెంటనే,దీనికి పరిష్కారంగా 50/60 సంవత్సరములు నిండిన మహిళా వ్యాపారులకు 7 అడుగుల వెడల్పుఉన్న నీడగొడుగులను,ఉచిత పంపిణీ చేద్దామనే ఉద్దేశంతో ఫండ్ రైజింగ్ పోస్టుపెట్టడం జరిగిందని వివరించారు.ఒక్కో గొడుగుకు - 700/-రూపాయల చొప్పున - వితరణలు సేకరించి మొదటి విడతగా తెప్పించిన 8 గొడుగులను,ఈరోజు అనగా ది. 29.3.2026 - ఆదివారం రోజున లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని,తెలిపారు.ఈ సందర్భంగా మీకోసం మేమున్నాం టీం ఛైర్మెన్ లయన్ నీలి ప్రకాష్, మాట్లాడుతూ,గత8సంవత్సరాలుగా చర్లమండల ప్రజలకు విస్తృత సేవలు అందించడంలో సంస్థ ముందువరుసలో పయనిస్తుందని, సుమారు1 కోటి రూపాయల వితరణలను సేకరించి,సుమారు 1,80,000 "మంది" లబ్ధిదారులకు సేవలందేలాకార్యక్రమాలు చేశామని తెలిపారు.ప్రస్తుతం సంతలోవ్యాపారాలు చేసుకుంటున్న చిరువ్యాపారులకు లబ్దిచేకూరేలా ఈనీడగొడుగులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అలాగే మిగిలినవ్యాపారులకు కూడా రాబోవుసంతలో ఈగొడుగులను ఉచిత పంపిణీ చేసేకార్యక్రమం ఉంటుందని వివరించారు.మేము చేసేప్రతి సేవా కార్యాక్రమానికి వెన్నంటి నడిపిస్తున్నదాతలందరికీ పేరు పేరునాకృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మన్నేపులి శ్రీనివాసరావు,చింతా రామ్మోహన్ మాష్టారు,బి.వి ప్రతాప్, చింతలపాటి అశోక్,కొమ్మి నాగేశ్వరరావు,దొడ్డి తాతారావు, చింతలపూడి లక్ష్మీ,కుప్పాల నిరంజన్,ఎన్నమూరి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## రీజియన్ చైర్మన్ లయన్ గంగాధర్ రావుకి ఘనంగా సన్మానాలు

**- అత్యంత వైభవంగా లయన్స్ క్లబ్ రీజియన్**

**-2 ఆధ్వర్యంలో 'పుష్ప ధరహాసం' ప్రాంతీయ సదస్సు.**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);స్థానిక లయన్ మాతురి రంగారావు లయన్స్ డిస్ట్రిక్ట్ 316డీ లీడర్‌షిప్ ఇన్‌స్టిట్యూట్‌లో లయన్స్ క్లబ్ రీజియన్-2 ఆధ్వర్యంలో 'పుష్ప ధరహాసం' ప్రాంతీయ సదస్సు అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మన సరస్వతి విద్యా నికేతన్ స్కూల్ కరస్పాండెంట్, లయన్స్ రీజియన్ చైర్మన్ లయన్ పెనకాటి గంగాధరరావు అధ్యక్షత వహించారు. వారు నిర్వహించిన సదస్సుకు వారి ధర్మపత్ని పేరుతో పుష్పదరహాసం అని నిర్వహించడం ప్రశంసనీయం.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ ఎర్రా వేణుగోపాల రాయుడు విచ్చేశారు. గౌరవ అతిథిగా డిస్ట్రిక్ట్ గవర్నర్, సీనియర్ అడ్వకేట్ లయన్ వజ్రపు కోటేశ్వరరావు పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. రీజియన్ ఫస్ట్ లేడీ, కొవ్వూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్ శ్రీమతి పెనకాటి పుష్పాంజలి గారు జ్యోతి ప్రజ్వలనలో పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా స్టేజ్ పైన పలువురు ప్రముఖులు లయన్ క్లబ్ సేవలను, సామాజిక బాధ్యతలను కొనియాడారు.లయన్ ఇ.వి.వి.ఈశ్వర్ కుమార్ (ఇమ్మీడియట్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్) లయన్ చిట్నీడి శ్రీనివాసు (ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్) లయన్ పి. ఉమామహేశ్వరరావు (సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్) లయన్ దాసరి తిరుమలరావు (కీనోట్ స్పీకర్) లయన్ డాక్టర్ బాదం బాలకృష్ణ (గౌరవ ఆహ్వానితులు) వీరందరూ తమ ప్రసంగాల ద్వారా క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను వివరించారు. మండపేట, రాజమండ్రి, ధవళేశ్వరం మరియు వివిధ లయన్స్ క్లబ్స్ నుండి ప్రముఖుల లయన్ గంగాధర్ రావుని పూలమాలలు, శాలువాలతో అత్యంత వైభవంగా సత్కరించారు.సదస్సులో భాగంగా బ్యానర్ ప్రజెంటేషన్, అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగాయి. రాజమహేంద్రి సంస్కృతి లయన్స్ క్లబ్ ఈ కార్యక్రమానికి ఆతిథ్యం ఇచ్చింది. రీజియన్-2 పరిధిలోని



పలువురు పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు, స్పెషల్ ఇన్విటీలు మరియు క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మధ్యాహ్నం సహపంక్తి భోజనంతో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడిన టీడీపీ




నేటి శుభోదయ - వెలుగోడు:నంద్యాల జిల్లా ప్రతినిధి (నాగేంద్ర )తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడాలనే లక్ష్యంతో ఏర్పడిన పార్టీ తెలుగుదేశం అని నాయకులు అన్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాలతో స్వర్గీయ నందమూరి తారక రామారావు మార్చి 29, 1982న స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేటితో 44 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ముందు ఎన్టిఆర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, పార్టీ జెండాను మాజీ ఎంపిపి ఎల్లాల కృష్ణుడుఆవిష్కరించారు.భారతదేశంలో అత్యధిక కార్యకర్తలతో నిలిచిన ప్రాంతీయ పార్టీగా తెలుగుదేశం పార్టీ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. అనంతరం ఎన్టిఆర్ జలాశయం స్థూపం వద్ద ఉన్న విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూపార్టీ ఏర్పడిన కొద్ది నెలల్లో తెలుగుదేశం పార్టీ సాధించిన విజయాలు ఢిల్లీ పాలకుల అహంకారాన్ని సైతం తగ్గించేలా ప్రజల తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీని విజయవంతంగా నడిపిస్తున్నారని కొనియాడారు. ఇటీవల అసెంబ్లీలో అమరావతిని శాశ్వత రాజధానిగా ప్రకటిస్తూ తీర్మానం చేయడం ద్వారా రాష్ట్రానికి స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చిందని, దీనివల్ల ప్రజలు మరియు పెట్టుబడిదారుల్లో నమ్మకం పెరిగిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ వంగాల కృష్ణారెడ్డి , తెలుగుదేశం పార్టీ వెలుగోడు నాయకులు అబ్దుల్ కలాం , మోమిన్ రసూల్ , డా. జాకీర్ ,బలుసా రాము , మండ్ల శంకర్ రెడ్డి , ఇంతియాజ్, పులిమద్ది ఎల్ల శేషులు,కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వెలుగోడు లో మైనర్ బాలిక(7)పై ఓ వ్యక్తి అత్యాచార యత్నం

నేటి శుభోదయ వెలుగోడు: నంద్యాల జిల్లా ప్రతినిధి (నాగేంద్ర ): వెలుగోడు పట్టణంలోని సి.పి నగర్ కు చెందిన (55)అనే వ్యక్తి మైనర్ బాలికను ఇంటికి పిలిపించుకొని ప్రైవేట్ పార్ట్ ముట్టుకున్నట్లు సమాచారం విషయం గమనించిన అమ్మాయి తల్లికి అనుమానం వచ్చి తలుపులు కొట్టగా , తలుపులు తెరిచి పారిపోయిన నిందితుడు వెంటనే స్థానికులు అప్రమత్తమై పోలీసుల టోల్ ఫ్రీ నెంబర్ 100 కు కాల్ చేసి విషయం చెప్పగా సమాచారం అందుకున్న వెలుగోడు ఎస్సై సురేష్ ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టిన ఎస్సై సురేష్ వైద్య పరీక్షల నిమిత్తం బాధితురాలిని నంద్యాల ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. అనంతరం పరారీలో ఉన్న నిందితున్ని స్థానిక ఎస్ఎన్ఆర్ డిగ్రీ కళాశాల వద్ద ఓ కార్పెంటర్ షాపులో అదుపులోకి తీసుకున్న పోలీసులు పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ నిర్వహిస్తున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

## కూటమి ప్రభుత్వం లో గ్రామాలకు మహర్దశ




నేటి శుభోదయ వెలుగోడు: నంద్యాల జిల్లా ప్రతినిధి (నాగేంద్ర ):కూటమి ప్రభుత్వం లో గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో మహర్దశ పట్టనున్నట్లు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.వెలుగోడు మండలం బోయరేవుల గ్రామం నందు రూ.90 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఆదివారం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ప్రారంభించారు. నియోజకవర్గం లో కోట్లాది రూపాయలతో సిమెంట్ రోడ్స్ నిర్మించనున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారం తో నియోజకవర్గం ను అభివృద్ధి బాటలో చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ మధుసూదనరెడ్డి , పంచాయతీ రాజ్ ఏ. ఇ శ్రీనివాసులు , గ్రామసర్పంచ్ పెద్ద స్వామన్న , నియోజకవర్గ సమన్వయకర్త అన్నారపు శేషిరెడ్డి , అబ్దుల్ కలాం , సూర్యనారాయణ రెడ్డి , నాగశేఖర్ , మాధవరం శివశంకర్ పాల్గొన్నారు.

## 'తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా సాటి చెప్పిన మహనీయుడు స్వర్గీయ ఎన్టీఆర్..'

**– జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి.**

**టిడిపి పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలు**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గశీ కోరుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ.. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పుట్టిన ఈ పార్టీ, నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. కోరుకొండ మండలంలోని వివిధ గ్రామాల నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు. పార్టీ 44వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు





ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని చౌదరి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 1982 పార్టీ ఆవిర్భావం నాటి నుంచి నేటి వరకు సేవలు అందిస్తున్న సీనియర్ టీడీపీ కార్యకర్తలకు బొడ్డు వెంకటరమణ చౌదరి చేతుల మీదుగా సాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగు యువత, మరియు పార్టీ ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోకవరంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.

**గోకవరం-నేటిసుబోదయ;.మండల కేంద్రమైన గోకవరం గ్రామంలో**



ఆదివారం తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వ్యాపారవేత్త బత్తుల సత్యనారాయణ (సత్తిబాబు )ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీలోఅనాదికాలంగాఉన్నటువంటి సీనియర్ నాయకులకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సన్మానంలో ఏ ఎం సీ చైర్మన్ అడపా భరత్ బాబు,పైల శ్రీను, పాలాడి శ్రీనివాస్, ఆచంట రాజు, గండ్రెడ్డి సన్యాసిరావు, చిటికెల పాండు, మోర్త చిట్టి బాబు మొదలగు వారుకి బత్తులసత్యనారాయణసన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కొంతమందిని ఎంపిక చేసి ఈ విధంగానే సన్మానం చేయడం జరుగుతుందని తెలిపారు. పార్టీ ఉద్దేశం మేరకే తీసుకున్న ఈ నిర్ణయం అని తెలిపారు.

## నిత్యాన్నదాన పథకానికి విరాళం అందజేత



విజయవాడ, మార్చి 29 (నేటి శుభోదయ):- శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో నిత్యాన్నదాన పథకానికి విశాఖపట్నంకు చెందిన కె.వి.ఎస్. శ్రీధర్, శాంత దంపతులు 1,00,000/- రూపాయల విరాళాన్ని చెక్కు రూపంలో ఆలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతకు అమ్మవారి దర్శనం చేయించి వేద పండితుల ఆశీర్వచనంతో పాటు అమ్మవారి చిత్రపటాన్ని, శేషవస్త్రాని, లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా రామాలయ నిర్మాణానికి 10 లక్షల రూపాయల చెక్కు అందజేత



గోకవరం -నేటిసుబోదయ.; జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, టిటిడి ట్రస్ట్ బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా గోకవరం మండలం పెంటపల్లి గ్రామంలో నిర్మించిన శ్రీ రామాలయానికి శ్రీ వాణి ట్రస్టు ద్వారా 10 లక్షల రూపాయల చెక్కును ఆదివారం పెంటపల్లి గ్రామంలో నూతనంగా పునర్నిర్మించిన రామాలయానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సహకారంతో 10 లక్షల రూపాయల చెక్కును రామాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ గారబోయిన శ్రీనివాస్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భరత్ బాబు, గండేపల్లి మండల పార్టీ ప్రెసిడెంట్ పోతుల మోహన్, కందుల చిట్టిబాబు, ఆలయ కమిటీ సభ్యులు శివకృష్ణ రాంబాబు గౌరవాధ్యక్షులు మిర్తిపాటి శ్రీనివాసు పాల్గొన్నారు.

## " చైత్ర మాస కళ్యాణ బ్రహ్మోత్సవములలో వెండి పల్లకీ ఊరేగింపు"




విజయవాడ, మార్చి 29 (నేటి శుభోదయ):- శ్రీ దుర్గామల్లేశ్వరుల చైత్రమాస కళ్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా మొదటి రోజైన ఆదివారం బ్రహ్మోత్సవ వాహన సేవల్లో భాగంగా సాయంత్రం 5 గంటలకు - మల్లేశ్వర మహామండపం నుండి శ్రీ దుర్గా మల్లేశ్వరుల వెండి పల్లకి సేవ ప్రారంభం అయింది. సంప్రదాయ కళలైన తప్పెట్లు, కోలాట నృత్యములు, తాళం భజన కళాకారుల ప్రదర్శలు ముందు సాగుతుండగా, వేద మంత్రాలు, మంగళ వాయిధ్యాల నడుమ శ్రీ దుర్గా మల్లేశ్వరుల వెండి పల్లకివాహనసేవ ప్రారంభం ముందు ఆలయ ఈవో వీకే శీనా నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరేగింపు కనకదుర్గానగర్, రథం సెంటర్, బ్రాహ్మణవీధి, కొత్త పేట, మెయిన్ బజారులలో భక్త కోటిని అనుగ్రహించి, తిరిగి ఊరేగింపు ఇంద్రకీలాద్రిని చేరుకోనుంది.ఆది దంపతులు వేంచేసిన పల్లకి ముందు భక్తులు రహదారులను పసుపు నీళ్లతో శుద్ధి చేసి, హారతులు,కొబ్బరికాయలు సమర్పించి, జయ జయ ద్వానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్య శ్రీ శివ ప్రసాద్ శర్మ, వేద పండితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావదినోత్సవ వేడుకలు

**పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్**

**సీనియర్ నాయకులను సన్మానించిన ఎమ్మెల్యే బోడె ప్రసాద్**

పోరంకి, మార్చి 29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ స్థాపన ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కోసమేనని పెనమలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు ఆదివారం పోరంకి ప్రధాన సెంటర్లో తెదేపా శ్రేణుల సమక్షంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి ఘుజమాల వేసి నివాళులర్పించారు. 44 వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా పోరంకి తెదేపా నియోజకవర్గ కార్యాలయంలో 29 మార్చి 1982 నుండి పార్టీలో ఉంటూ,పార్టీ పటిష్టతకు కష్టపడిన కొంతమంది సీనియర్ నేతలను సన్మానించిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ కార్యకర్తల త్యాగాల ఫలితమే స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాల సాధనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కృషి చేయగలు గుతున్నామన్నారు. 2019-24 రాష్ట్రంలో పరిపాలకుల బాధ్యతారాహిత్యం వలన రాష్ట్ర ఆర్థికపరిస్థితి పూర్తిగా దెబ్బతినడంతో పాటు, ప్రజలకు జీవనోపాధి లేక కుటుంబాల పోషణ కష్టమైన పరిస్థితి నుండి 2024 కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ ల నేతృత్వంలో ఆర్థిక పరిస్థితి మెరుగు పరుస్తూ, ప్రజలందరికీ సంక్షేమం అభివృద్ధి అందిస్తూ, అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం నిర్మాణం, గూగుల్ డేటా సెంటర్ వంటి సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో లక్షలాది ఉద్యోగాల కల్పన, భవిష్యత్తు నాయకుడు నారా లోకేష్ బాబు



ఆధ్వర్యంలో విద్యా ఐటీ శాఖల్లో యువత భవిష్యత్తు కోసం పునాదుల నిర్మాణం చేసుకుంటూ విజన్ 2047 దిశగా పనిచేస్తున్నామని తెలిపిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పెనమలూరు నియోజకవర్గంలో కార్యకర్తలు నాయకులు నన్ను రెండు సార్లు ఎమ్మెల్యేగా పని చేసే అవకాశం కల్పించడంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశీస్సులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కల్పించిన అదృష్టంగా భావిస్తున్నామన్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్ కార్యకర్తే అధినేత అనే ఆలోచనతో నడుచుకుంటూ తెలుగుదేశం పార్టీ బలోపేతం ద్వారా కూటమి ప్రభుత్వానికి వెన్నుదన్నుగా ఉండి ప్రజలను చైతన్యం చేస్తానని స్పష్టం చేశారు.కార్యకర్తలకు ఇబ్బంది ఉంటే, ధైర్యంగా ముందుకు తీసుకురండి, తప్పకుండా నేను వ్యక్తిగతంగా బాధ్యత తీసుకుని అండగా నిలబడతానన్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్ వైసీపీ పరిపాలనలో వైసీపీ కార్యకర్తల నడవడిక చూసిన తర్వాత తెదేపా కార్యకర్త అంటే ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, వ్యక్తిగతం కంటే సమాజం పట్ల ప్రజల పట్ల తన శక్తియుక్తులు ఉపయోగిస్తూ తెదేపా ఆశయాలను కొనసాగిస్తారని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకు జువ్వ రాంబాబు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బోడె వెంకట్రామ్, ఎ. ఎం. సి. చైర్మన్లు అన్నే ధన రామ కోటేశ్వరరావు, కొండా ప్రవీణ్, దుర్గగుడి పాలకమండలి సభ్యులు వెలగపూడి శంకర్ బాబు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్. పిఠా గోపీచంద్, తాడిశెట్టి వీరస్వామి, మండల పార్టీ అధ్యక్షులు కోయ ఆనందప్రసాద్, మారుపూడి ధన కోటేశ్వరావు, జంపాని వెంకటేశ్వరరావు. వెనిగళ్ళ కుటుంబరావు, జంపన గురునాథం. వల్లభనేని నాని,బిసి సెల్ అధ్యక్షులు సంగేపు రంగారావు, సీనియర్ నాయకులు మారుపూడి ధన కోటేశ్వరరావు, దేవినేని రాజా,తుమ్మలపల్లి హరికృష్ణ, యార్లగడ్డ సుచిత్ర, మేడసాని రత్నకుమారి, శ్రీదేవి భూక్య బిచాలి దోనేపూడి రమాదేవి, దోనేపూడి రవికిరణ్. అంగిరేకుల మురళి కుర నరేంద్ర, మైనార్టీ నాయకులు షేక్ బుజ్జి, కోనపురెడ్డి వాసు, చెల్లపాటి శీను చిరంజీవి, బుర్ర వెంకట్ వీరంకి పవనమూర్తి, మొక్కపాటి శ్రీనివాస్ సిరిగిరి మధు, వణుకూరు విక్రం కుమార్, ముసునూరు శ్రీధర్, బొంగరాల అబ్రహం, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ఇంద్రకీలాద్రిపై శాస్త్రోక్తంగా సూర్యోపాసన పూజలు



విజయవాడ, మార్చి 29 (నేటి శుభోదయ):- శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ఆదివారం సూర్యోపాసన పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. రథసప్తమి వేడుకలకు కొనసాగింపుగా, అలాగే ఆదివారం కావడంతో ఈ ప్రత్యేక పూజలను ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ వైదిక కమిటీ, వేద పండితులు అత్యున్నత స్థాయిలో ఈ సూర్యోపాసన పూజను జరిపించారు. లోక కళ్యాణం కోసం, భక్తుల ఆరోగ్య ప్రాప్తి కోసం వేద మంత్రోచ్ఛారణల మధ్య సూర్య భగవానుడికి ప్రత్యేక అర్చనలు, నమస్కారాలు నిర్వహించారు. ఈ పవిత్ర క్రతువులో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. 1,000/- రుపాయల టికెట్ ద్వారా పలువురు భక్తులు ఈ పూజలో ప్రత్యక్షంగా పాల్గొని అమ్మవారిని, సూర్యదేవుని ఆశీస్సులు పొందారు. రథసప్తమి తర్వాతి రోజుల్లో వచ్చే ఆదివారాల్లో సూర్యోపాసన చేయడం వల్ల విశేష ఫలితాలు లభిస్తాయని పండితులు పేర్కొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై చైత్రమాస కళ్యాణ బ్రహ్మోత్సవాలు ప్రారంభం



విజయవాడ, మార్చి 29 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల ఆలయంలో చైత్రమాస కళ్యాణ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ఆదివారం ప్రారంభమయ్యాయి. ఉదయం 8:00 గంటలకు శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీ దుర్గామల్లేశ్వరులకు శాస్త్రోక్తంగా మంగళస్నానాలు నిర్వహించి, వారిని వధూవరులుగా సర్వాంగ సుందరంగా అలంకరించారు. స్థానాచార్య శివప్రసాద్, వైదిక కమిటీ సభ్యుల పర్యవేక్షణలో సాయంత్రం 4:00 గంటల నుండి విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, అంకురార్పణ, అఖండ దీపస్థాపన వంటి ప్రధాన క్రతువులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ ఈవో వి.కె. శీనానాయక్ సతీసమేతంగా పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలకు ఆహ్వానంగా ధ్వజారోహణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం స్వామివారు అమ్మవార్లతో కలిసి వెండి పల్లకీపై భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థానం వైదిక కమిటీ సభ్యులందరూ కలిసి ఈ కార్యక్రమాలను అత్యంత నిష్ఠతో, వైభవంగా నిర్వహించారు. నేడు స్వామివారు రావణ వాహనంపై ఊరేగి భక్తులను అనుగ్రహించనున్నారు.

## 15వ తేదీ తరువాత నుండి హెల్మెట్ లేని ద్విచక్ర వాహనాలకు నో పెట్రోల్

**బాపట్ల పట్టణ సీఐ రాంబాబు.**




బాపట్ల నేటి శుభోదయ మార్చ్ 29: బాపట్ల జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఐపిఎస్ ఆదేశాలమేరకు బాపట్ల డిఎస్పి జగదీష్ నాయక్ నేతృత్వంలో బాపట్ల టౌన్ సిఐ రాంబాబు ఆధ్వర్యంలో నో హెలిమెంట్ నో ఫ్యూయల్ అవేర్నెస్ కార్యక్రమం బాపట్ల పట్టణం అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బాపట్ల పట్టణ సీఐ రాంబాబు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాల పై ప్రయాణించే ప్రతి ఒక్కళ్ళు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఈ నెల 15వ తేదీ తర్వాత హెల్మెట్ లేని వారికి పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ పోయడం అనేది జరగదని చాలా క్లుప్తంగా బాపట్ల పట్టణ సిఐ రాంబాబు తెలియజేయడం జరిగింది . హెల్మెట్ ధరించని వాహనదారులకు కఠిన చర్యలు తీసుకుంటామని జరిమానా కూడా విధించడం జరుగుతుందనీ బాపట్ల పట్టణ సిఐ రాంబాబు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ ఎస్ఐ విజయ్ కుమార్ ,ఉమెన్ ఎస్సై నస్రీన్ పోలీస్ సిబ్బంది ,వాహనదారులు పాల్గొన్నారు.

## నేడు బాపట్ల ఎంపీ కార్యాలయంలో నిర్వహించిన టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**లోక్ సభ ప్యానల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని, పార్టీ శ్రేణులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.**



బాపట్ల నేటి శుభోదయ మార్చ్ 29: తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని విశ్వవ్యాప్తం చేయడానికి, పేదవాడి కనీస అవసరాలను తీర్చి, బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అధికారాన్ని అందించడమే లక్ష్యంగా 1982 మార్చి 29న మహానటుడు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెన్నేటి కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు సాదు నాగేశ్వరావు, రామ్మోహనరావు, పటాన్ రాజేష్, భోగిరి రామారావు, భోగిరి పృథ్వీరాజ్, నక్క ప్రకాష్, నర్రా ఏడుకొండలు, బడుగు పృధ్వీ రాజ్, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## పన్ను చెల్లింపులకు నేడు చివరి అవకాశం

**: వివిఎంసి కమిషనర్ ధ్యానచంద్ర**



విజయవాడ, మార్చి 29 (నేటి శుభోదయ):- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం కల్పించిన ఆస్తిపన్నుపై 50 శాతం వడ్డీ రాయితీ సౌకర్యాన్ని ప్రజలు వినియోగించు కోవడానికి ఈ నెల 31వ తేదీ ఆఖరు కావున క్యాష్ కౌంటర్లలో రద్దీ ఎక్కువగా ఉన్నందున, ప్రజల సౌకర్యార్థం సచివాలయాలు ఉదయం 9 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు అందుబాటులో ఉంటాయని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంటి, ఖాళీ స్థల పన్ను బకాయిలు ఏక మొత్తంలో చెల్లించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పించిన 50 శాతం వడ్డీ రాయితీని పొందటానికి నగరంలోని క్యాష్ కౌంటర్లు ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉండటమే కాకుండా ప్రజల సౌకర్యార్థం సచివాలయాలు కూడా ఉదయం 9 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కావున ప్రజలందరూ పన్ను చెల్లింపులకు నగర పరిధిలో గల 286 సచివాలయాల్లో కూడా చెల్లించవచ్చని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 50 శాతం వడ్డీ రాయితీని పొందవచ్చని, ఈ సదవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విన్నవించారు.

## ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**వివిఎంసి కమిషనర్ ధ్యానచంద్ర**



విజయవాడ, మార్చి 29 (నేటి శుభోదయ):- ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సోమవారం విజయవాడ నగరపాలక సంస్థ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు.విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయలలో తో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## కాంగ్రెస్, వైఎస్సార్‌సీపీలకు ప్రతిపక్ష హోదా రాకుండా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది: ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, మార్చి 29 (నేటి శుభోదయ):- కాంగ్రెస్ పార్టీకి, వైఎస్సార్‌సీపీలకు అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా రాకుండా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. తూర్పులోని పటమట ఆశోక్‌నగర్‌లో ఉన ఎమ్మెల్యే కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 44వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ముందుగా జెండా ఆవిష్కరణ చేసిన తర్వాత కేక్ కటింగ్ చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న కార్యక్రమాలను జూమ్ కాన్ఫరెన్సులో ఒక తెరపై ప్రదర్శింపజేశారు. ఎన్టీఆర్ పై కొన్ని వీడియోలు ప్రదర్శించారు. ఆ తదుపరి 11 మంది తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులకు ఎమ్మెల్యే గద్దె సన్మానించి వారితో కలిసి గద్దె భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె మాట్లాడుతూ ఆనాడు ఎన్టీఆర్ రూ.35లతో మొదలు పెట్టిన ఫించను పథకాన్ని నేటికీ నారా చంద్రబాబునాయుడు అమలు చేస్తూ రూ.4 వేలు ఇస్తున్నారన్నారు. గతంలో ఏ రాష్ట్రంలో కూడా ఫించను విధానం అమలులో లేదని, అన్న ఎన్టీఆర్ ఫించన్లు ఇచ్చే విధానాన్ని ప్రవేశపెట్టిన తర్వాతే మిగిలిన రాష్ట్రాల్లో అమలు చేశారన్నారు. ఆనాడు ఎన్టీఆర్ ప్రసంగాన్ని విని చాలా మంది ఉత్సాహితులైన పార్టీలో చేరారని, నేటికి ఆయన ప్రసంగాలు వింటే ఎంతో ఉత్సాహంగా ఉంటుందన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా రాకుండా ఎన్టీఆర్ చేశారని, ఇప్పుడు వైఎస్సార్‌సీపీకి అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా కూడా రాకుండా చేసిన ఘనత నారా చంద్రబాబునాయుడిదేనని అన్నారు. ప్రాంతీయ పార్టీగా ఉన్న టీడీపీ లోక్‌సభలో ప్రతిపక్ష పార్టీ హోదా పొందిన ఘనత కూడా టీడీపీదేనని అన్నారు. ఒక ప్రాంతీయ పార్టీగా ఉన్న టీడీపీ ఎన్నో గొప్ప విజయాలు సాధించిందన్నారు. ఎన్టీఆర్ 44 సంవత్సరాల క్రితం ఇచ్చిన ఇళ్ళు గ్రామీణ ప్రాంతాల్లో నేటికి కనబడుతూనే ఉంటాయని, ఎన్టీఆర్ ని ఇప్పటికీ దేవుడిగా కొలిచేవారు ఎందరో ఉన్నారని గద్దె రామమోహన్ అన్నారు.ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సన్మానం పొందినవారిలో ఎస్.ఫిరోజ్, బోలెం బ్రహ్మయ్య, బంగారు నూకరాజు, పోలంపాటి వడ్డీకాసులు, పొట్లూరి సాయిబాబు, వేములపల్లి రంగారావు, పెరుమాళ్ల గురునాధం, పూర్ణ, పగడాల వెంకటేశ్వర రెడ్డి, జాస్తి సాంబశివరావు, చెన్నుపాటి గాంధీ ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, స్థానిక డివిజన్ నాయకులతో పాటు అన్ని డివిజన్ల నాయకులు, కార్యకర్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులు అర్పించారు.

## రూ.1.20 లక్షలు లంచం తీసుకుంటూ "ఎసిబి" కి పట్టుబడ్డ పంచాయతీరాజ్ అధికారులు

విజయనగరం, నేటి శుభోదయ ::: రూ.1.20 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పంచాయతీరాజ్ అధికారులు పట్టుబడ్డారు. ఈ ఘటన విజయనగరం జిల్లా కేంద్రం గజపతినగరం పంచాయతీరాజ్ కార్యాలయంలో చోటు చేసుకుంది. మెంటాడ గ్రామానికి చెందిన వివిధ పనులకు సంబంధించి సర్పంచ్ రాంబాబు నుంచి రూ.1.20 లక్షలు లంచం తీసుకుంటూ పంచాయతీరాజ్ జేఈ గౌతమ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ ఏసీబీకి పట్టుబడ్డారు.

## తెలుగుదేశం పార్టీ స్థాపించి నేటితో 44 సంవత్సరాలు పూర్తి చేసుకుని 45వ సంవత్సరంలోకి అడుగు

**సందర్భంగా సీనియర్ నాయకుల్ని ఘనంగా సన్మానించిన వేగేశన నరేంద్ర వర్మ రాజు .24వ వార్డ్ టిడిపి సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ కుట్టుబోయిన రమేష్ బాబు గారి నీ టిడిపి పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించిన వేగేశన నరేంద్ర వర్మ రాజు**




బాపట్ల నేటి శుభోదయమార్చ్ 29: బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గారి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తల జైత్రయాత్ర మధ్య పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో అత్యంత ప్రధానమైన ఘట్టం సీనియర్ కార్యకర్తల గౌరవం. 1982లో పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు, అనేక ఒడిదుడుకులు ఎదురైనా, పార్టీ అధికారం ఉన్నా లేకపోయినా పసుపు జెండానే ఊపిరిగా బతుకుతున్న సీనియర్ కార్యకర్తలను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి తాతా జయప్రకాశ్ నారాయణ, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసామిరెడ్డి మరియు పట్టణ,మండల పార్టీ అధ్యక్షులు , తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొండెక్కిన కోడి, దిగింది

**- వంద రూపాయలు తగ్గిన చికెన్ రేటు**

**- కిలో 270 కి, బ్రాయిలర్ చికెన్**



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: ఈ మధ్యకాలంలో పౌల్ట్రీ కోడి మాంసం రేటు గణనీయంగా పెరగడంతో చికెన్ ప్రియులకు ఇది పెద్ద ఇబ్బందిగానే మారింది. అంతగా కొండెక్కిన కోడి రేటును చూసి అయ్యో అంటూ తినకుండా మానుకున్న రోజులు ఉన్నాయి. ఇక ఇప్పుడిప్పుడే కొండెక్కిన కోడి రేటు మాత్రం మెల్లగా దిగి వస్తుంది. ప్రస్తుతం చికెన్ రేటు మార్కెట్లో రూ 270 లు కిలోగా అమ్మకాలు జరుగుతున్నాయి. - ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులు, కోళ్ల పెంపకం, లభ్యతను బట్టి ధరలు చికెన్ లవర్స్ కు ఇది నిజంగా గుడ్ న్యూసే. గతవారం భారీగా పెరిగిన చికెన్ ధరలు. ఈ వారం అమాంతం తగ్గిపోయాయి. మార్చి నెల ఆరంభంలో కిలో చికెన్ ధర రూ.360- రూ.400 పలికింది. వేసవి ఉష్ణోగ్రతలు పెరగడంతో కోళ్లు చనిపోవడం, వాటి దాణా ఖర్చులు పెరగడంతో కోళ్ల ఫారమ్ల యజమానులు ధరలను పెంచారు. ఇదే సమయంలో పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు కూడా ఉండటంతో చికెన్ కు గిరాకీ ఏర్పడింది. వెరసి స్కిన్ లెస్, నార్మల్ చికెన్ ధర కూడా ఆల్ టైమ్ రికార్డుకు చేరింది. గతవారం కేజీ చికెన్ ధర ఏకంగా రూ.400కు చేరడంతో చికెన్ ప్రియులంతా సీ ఫుడ్ వైపు మళ్లారు. వారంరోజుల తర్వాత కిలో చికెన్ రేటు ఏకంగా రూ.100 వరకూ తగ్గింది. హైదరాబాద్ లో నేడు స్కిన్ లెస్ చికెన్ కేజీ ధర రూ.270గా ఉండగా అటు వరంగల్ లోనూ అదే ధర కొనసాగుతోంది. ఆంధ్రప్రదేశ్ లోని అమలాపురంలో మాత్రం రూ.300-350 పలుకుతోంది. ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులు, కోళ్ల పెంపకం, లభ్యతను బట్టి ధరలు మారు తుంటాయని వ్యాపారస్తులు తెలిపారు.

## 638 వైద్యుల నియామకాల్లో అత్యంత పారదర్శకత

**- ఆన్లైన్ కౌన్సెలింగ్ ద్వారా ఆప్షన్ల స్వీకరణ, పోస్టింగ్ ఉత్తర్వుల జారీ**

**-34 గంటల్లోగా ప్రక్రియ ముగింపు**

**- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి**



అమరావతి, నేటి శుభోదయ ::: ప్రజారోగ్య శాఖ (డైరెక్టర్ అఫ్ పబ్లిక్ హెల్త్-డీహెచ్) ద్వారా మెడికల్ ఆఫీసర్ల పోస్టుల భర్తీని తొలిసారిగా ఆన్లైన్ కౌన్సెలింగ్ ద్వారా నిర్వహించబోతున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఎంబీబీఎస్ అర్హతతో సివిల్ అసిస్టెంట్ సర్జన్ (సీఏఎస్) పోస్టులకు ఎంపికైన వారికి అత్యంత పారదర్శక విధానంలో పోస్టింగ్ ఉత్తర్వులను ఆన్లైన్ ద్వారా కౌన్సెలింగ్ ద్వారా ఇవ్వ బోతున్నామని చెప్పారు. ఏపీ ఆన్లైన్ వారి సహకారంతో సోమవారం నుంచి నిర్వహించబోతున్న కౌన్సెలింగ్ పోస్టింగ్ ఉత్తర్వుల జారీ 34 గంటల్లోగానే ముగుస్తుందని వెల్లడించారు. అభ్యర్థులు ఇచ్చిన ఆప్షన (ఐచ్చికాలు) కు అనుగుణంగా 611 వైద్యుల నియామక పోస్టింగు ఉత్తర్వులను ఆటోమేటిగ్గా ఆన్లైన్ ద్వారానే ఇస్తామని ప్రకటించారు ప్రభుత్వ నిబంధనలు అనుసరించి (రిజర్వేషన్, ఇతర) అభ్యర్థులకు పోస్టింగులు ఇస్తామని తెలిపారు. ఈ మేరకు వేడిక్కడ ఓ ప్రకటన జారీచేశారు.

### - ఇంతకుముందు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా

గతంలో జూమ్ కాన్ఫరెన్స్ విధానంలో డిస్ప్లే చేసిన ఖాళీలకు అనుగుణంగా పోస్టింగులు పొందారు స్థానికంగా ఉన్న ప్రాంతాల నుంచే కాకుండా కౌన్సెలింగ్ కేంద్రాలకు అభ్యర్థులు వెళ్లి అక్కడ ప్రకటించిన వివరాల మేరకు పోస్టింగులు పొందారు. ఈ విధానంలో ఎక్కువ సమయం పడుతుంది. నిర్వహణ ఏర్పాట్లు పెద్ద స్థాయిలో చేయాల్సి వస్తుంది. ఈ విధానానికి భిన్నంగా అభ్యర్థులకు సానుకూలంగా ఉండేలా, పారదర్శకత మరింత పెరిగేలా ఆన్లైన్ కౌన్సెలింగ్ జరగబోతుంది.

### - ఆప్షన్ లు ఎక్కువగా ఇచ్చుకుంటే మంచిది

ఆసుపత్రుల వారీగా ప్రకటించిన పోస్టులన్నింటికి ప్రాధాన్య క్రమంలో అభ్యర్థులు అప్షను ఇచ్చుకోవాల్సి ఉంది. ఇందులో ఎటువంటి పరిమితులు లేవు. దీనికి అనుగుణంగా అభ్యర్థులు ఆప్షన నమోదు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి.

### - అభ్యర్థుల మెయిళ్లకు పోస్టింగు ఉత్తర్వులు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెడికల్ ఆఫీసర్లు, బోధనాసుపత్రుల్లో ట్యూటర్ల కేటగిరిల్లో కలిపి మొత్తం 638 ) పోస్టులకు ఎంపికచేసిన వారి జాబితాను ఇటీవల వైద్య ఆరోగ్య శాఖ నియామకాల బోర్డు ప్రకటించింది. నోటిఫికేషన్ జారీ చేసిన అనంతరం పలు పోస్టులు పెరిగాయి. ఇలా మొత్తం 638 పోస్టుల్లో 124 ట్యూటర్ల పోస్టులు ఉన్నాయి. వెరిఫికేషన్ చేయాల్సి ఉన్నందున స్పోర్ట్స్ కోటా కింద ఉన్న పోస్టులు మినహాయించి, మిగిలిన 611 పోస్టుల భర్తీకి అభ్యర్థుల నుంచి సోమవారం ఉదయం 11 మంగళవారం సాయంత్రం 6 గంటల మధ్య (మొత్తం 31 గంటలు) అప్షన్లు స్వీకరిస్తారు. అనంతరం రెండు, మూడు గంటల వ్యవధిలో సదరు ఆసుపత్రుల పేర్లతో అభ్యర్థులు నమోదుచేసిన మెయిళ్లకు పోస్టింగు ఉత్తర్వులు ఆటోమేటిగ్గా వెళ్తాయి. పోస్టింగు ఉత్తర్వులు పొందిన వారు సదరు జిల్లాల వైద్య ఆరోగ్య శాఖ అధికారుల కార్యాలయాలు, బోధనాసుపత్రుల్లో 15 రోజుల్లోగా రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. అక్కడే సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరుగుతుందని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ పద్మావతి తెలిపారు. సీహెచ్ఎఫ్ డబ్ల్యూ, డీఎంఈ, రిక్రూటుమెంటు బోర్డు వెబ్సైట్లో పూర్తి సమాచారాన్ని అందుబాటులో ఉంచామని తెలిపారు. అభ్యర్థులకు సోమవారం ఉదయం 11 గంటల నుంచి లాగిన్ కు అవకాశాన్ని కల్పిస్తామని వెల్లడించారు.

# మళ్లీ మళ్లీ కూటమి ప్రభుత్వమే రావాలి

**-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**-పసుపు జెండా మోసిన వారికే ప్రాధాన్యం**

**-అన్న ఎన్టీఆర్ ఆశయ సాధనే సీఎం చంద్రబాబు మంత్రి లోకేశ్ లక్ష్యం**

**-టీడీపీకి కార్యకర్తలే వెన్నుముక.**

**-పెనుకొండ వాసులు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటా**

**-టీడీపీ ఆవిర్భావ దినోత్సవ సభలో మంత్రి సవిత**

పెనుకొండ, మార్చి 29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నుముక అని, పసుపు జెండా మోసిన వారిని పార్టీ అధిష్టానం ఎప్పుడూ ప్రాధాన్యమిస్తూనే ఉంటుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. మళ్లీ మళ్లీ కూటమి ప్రభుత్వాలే రాష్ట్రంలో వచ్చేలా కార్యకర్తలందరూ పనిచేయాలని, కూటమిలోని ఇతర పార్టీలతో కలుపుకుపోవాలని పిలుపునిచ్చారు. దోపిడి, విధ్వంసం జగన్ క్రెడిట్ అని, వాటిని చోరీ చేయాల్సిన దౌర్భాగ్యం తమకు లేదని మంత్రి సవిత స్పష్టంచేశారు. టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్స వేడుకలు పెనుకొండలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ సర్కిల్ అన్న నందమూరి తారకరామారావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. టీడీపీ ఆవిర్భావం నుంచి ప్రజా సంక్షేమానికి పార్టీ కార్యకర్తలు నిబద్ధత, నిజాయితీతో పనిచేస్తున్నారన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే సిద్దాంతంతో అన్నఎన్టీఆర్ ఇదే రోజు టీడీపీని స్థాపించారన్నారు. నాడు ఒక్కరితో ప్రారంభమైన ప్రయాణం నేడు కోటి మందితో అతి పెద్ద కుటుంబంగా టీడీపీ ఆవిర్భవించిందన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ నిరంతరం కష్టపడుతున్నారన్నారు. వారి నేతృత్వంలో టీడీపీ మరింత బలోపేతమైందన్నారు. 5 ఏళ్ల జగన్ పాలనలో ఎన్ని కేసులు పెట్టిన, ఎంత వేధించినా టీడీపీ కార్యకర్తలు భుజాన ఉన్న పసుపు జెండాను దించని యోధులని మంత్రి సవిత కొనియాడారు.

### కష్టపడిన కార్యకర్తను పార్టీ విస్మరించదు.

టీడీపీకి పార్టీ కార్యకర్తలే వెన్నుముక అని, పార్టీ అభ్యున్నతి కోసం కష్టించి పనిచేసిన వారిని అధిష్టానం ఎప్పుడూ విస్మరించబోదని మంత్రి సవిత స్పష్టంచేశారు. పార్టీ బలోపేతానికి కృషిచేసిన వారందరికీ పదవులు తప్పనిసరిగా వరిస్తాయన్నారు. పీక మీద కత్తి పెట్టి బెదిరించినా భయపడకుండా జై చంద్రబాబు, జై టీడీపీ అంటూ ప్రాణత్యాగం చేసిన చంద్రయ్య మనకు స్ఫూర్తి అని అన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతం చేపడుతోందన్నారు. వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపైనా, నాయకుడిపైనా ఉందని మంత్రి సవిత స్పష్టంచేశారు.



### మళ్లీ మళ్లీ కూటమి ప్రభుత్వాలే రావాలి.

ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి అసమర్థ పాలన వల్ల రాష్ట్రం అస్తవ్యస్తమైందని మంత్రి సవిత మండిపడ్డారు. చివరికి ఏపీకి రాజధాని కూడా లేకుండా పోయిందన్నారు. మరోసారి సీఎం చంద్రబాబు అధికారంలోకి రావడంతో, రాజధాని అమరావతి పనులు ఊపందుకున్నాయన్నారు. రాజధానిని భవిష్యత్తులో మరెవరూ కదపకుండా ఉండేలా అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపామన్నారు. కూటమి నాయకులను టీడీపీ శ్రేణులు కలుపుకుపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వాలే అధికారంలోకి మళ్లీ మళ్లీ రావాలన్నారు. కష్టకాలంలో సీఎం చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అండగా నిలిచారన్నారు. ఏపీని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా ప్రధాని నరేంద్రమోడి వెన్నుదన్నుగా నిలుస్తున్నారని మంత్రి సవిత తెలిపారు.

### దోపిడి, విధ్వంసమే జగన్ క్రెడిట్

క్రెడిట్ చోరీ చేస్తున్నారంటూ సీఎం చంద్రబాబును, కూటమి ప్రభుత్వానుద్దేశించి జగన్ తరుచుగా విమర్శించడంపై మంత్రి సవిత తీవ్రంగా మండిపడ్డారు. విధ్వంసం చేయడం, దోచుకోవడం జగన్ క్రెడిట్ అని విమర్శించారు. అటువంటి జగన్ క్రెడిట్ ను తాము చోరీ చేయాల్సిన దుస్థితి పట్టలేదన్నారు. తమదంతా అభివృద్ధిపథమన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఎంతో కీలకమైన అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుపై ప్రత్యేక అసెంబ్లీ జరిగినా జగన్ పట్టించుకోలేదన్నారు. ఆయనకు రాష్ట్రం పట్ల, ప్రజల పట్ల చిత్తశుద్ధి ఈ ఘటనే చిన్న ఉదాహరణ అని మంత్రి సవిత అన్నారు.

### మీ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తా..

పెనుకొండలో జరిగిన అభివృద్ధి అంతా టీడీపీ ప్రభుత్వాలు, ఎమ్మెల్యేలు ఉన్న సమయంలోనే జరిగినవని మంత్రి సవిత తెలిపారు. అయిదేళ్ల వైసీపీ పాలనలో పెనుకొండలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. వైసీపీ వలస పక్షులు దోచుకోవడమే లక్ష్యంగా రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. కేవలం 22 నెలల కాలంలో పెనుకొండ నియోజక వర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. పీఆర్ డిపార్ట్ మెంట్ ద్వారా రూ.72 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామన్నారు. నియోజక వర్గ వ్యాప్తంగా పరిశుద్ధమైన తాగునీటి సరఫరా కోసం గ్రామీణ నీటిపారుదల విభాగం ద్వారా రూ.32 కోట్లతో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మిస్తున్నామన్నారు. ఇప్పటికే కొన్ని పూర్తయ్యాయని, మరికొన్ని పనులు జరుగుతున్నాయని తెలిపారు. హెచ్ఎన్ఎస్ పథకం ద్వారా రూ.3 కోట్లు, విద్యా శాఖ ద్వారా రూ.8.40 కోట్లు వెచ్చించామన్నారు. రూ.18 కోట్లతో రొద్దంలో ఎంజేపీ గురుకుల పాఠశాలను నిర్మిస్తున్నామన్నారు. పరిగిలో బీసీ హాస్టల్, సోమందేపల్లిలో బాలిక హాస్టల్ ను నిర్మించామన్నారు. సోమందేపల్లి కస్తూరి భా గాంధీ గురుకుల పాఠశాలకు అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ చేశామన్నారు. ఇవే కాకుండా మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. పెనుకొండ పట్టణంలో రూ.120 కోట్లతో త్వరలో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నామన్నారు. ఏ నమ్మకంతో తనను గెలిపించారో అదే నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని మంత్రి సవిత స్పష్టం చేశారు. టీడీపీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా 150 మంది సీనియర్ నాయకులను, కార్యకర్తలను మంత్రి సవిత సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలొచ్చారు.




# జర్నలిస్టులు ఆరోగ్యంపై జాగ్రత్త తీసుకోవాలి

**- శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ రవికాంత్ రమణ**

**- మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ నందు జర్నలిస్టుల ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన రవికాంత్ రమణ మచ్చా రామలింగారెడ్డి**

**- జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం**

**- మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్**

అనంతపురం, నేటి శుభోదయ ::: జర్నలిస్టులు నిత్యం కంప్యూటర్లు సెల్ ఫోన్లు చూడడం వల్ల కంటి సమస్యలు వచ్చే అవకాశం ఉందని వర్కింగ్ జర్నలిస్టులందరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని నిత్యం పని ఒత్తిడితో ఉన్నటువంటి వృత్తి జర్నలిజం అని ప్రతిరోజు సమాజం కోసం ప్రజల కోసం పనిచేసే జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని మర్చిపోతున్నారని జర్నలిస్టులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ రవికాంత్ రమణ అన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ ఆసుపత్రి నందు జర్నలిస్టుల ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం ప్రారంభ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా మీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ రవికాంత్ రమణ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవికాంత్ రమణ మాట్లాడుతూ నా భార్య శ్రీ మీనాక్షమ్మ



ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు మూడు వేలకు పైగా కంటి ఆపరేషన్లు చేయించడం జరిగిందని పేద ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో ట్రస్టు పని చేస్తున్నదని ఇప్పుడు జర్నలిస్టులకు తమ ట్రస్ట్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని రవికాంత్ రమణ అన్నారు. జర్నలిస్టులకు ఉచితంగా అద్దాలు ఇవ్వడం జరుగుతుందని అవసరమైతే ఆపరేషన్లు కూడా నిర్వహిస్తామని జర్నలిస్టు కుటుంబ సభ్యులకు రవికాంత్ రమణ తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు మచ్చ రామలింగారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా అనేక సంవత్సరాలుగా జిల్లాలో పనిచేస్తున్నామని ఇప్పుడు మరో నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని జర్నలిస్టు కుటుంబాల ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టి ఇప్పుడు మొదటగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్నామని మచ్చా అన్నారు. రాబోవు రోజుల్లో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని జర్నలిస్టు కుటుంబాలు అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. ఇటీవలనే జర్నలిస్టులకు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేయడం జరిగిందని రెండో విడత కూడా పంపిణీ చేస్తామని జర్నలిస్టులు నిత్యం పని ఒత్తిడితో ఉండడం కంప్యూటర్ ఎక్కువగా వాడుతుండడం వల్ల కంటి సమస్యలు వస్తున్నాయని అందుకే ఉచిత కంటి శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మచ్చా రామలింగారెడ్డి అన్నారు. డాక్టర్ మదన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు మా హాస్పిటల్లో కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని జర్నలిస్టులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని మంచిగా జర్నలిస్టులు కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అవసరమైన వారికి చికిత్సలు సైతం చేయడం జరుగుతుందని డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు కుల్లాయి స్వామి మల్లికార్జున, బికారి దామోదర్, శ్రీనివాసులు, వెంకట్, రాము, తాడిపత్రి కన్నా వేణుగోపాల్, బాలు, మురళి, సాయిరాం, తదితర జర్నలిస్ట్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పెద్ద ఎత్తున వర్కింగ్ జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం మదన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి నందు జర్నలిస్టుల ఉచిత కంటి వైద్య శిబిరాన్ని రవికాంత్ రమణ మచ్చా రామలింగారెడ్డి లాంచనంగా ప్రారంభించారు. సోమవారం కూడా మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ క్లినిక్ లో జర్నలిస్టు కుటుంబాలకు జర్నలిస్టులకు రెండో రోజు కూడా ఉచితంగా కంటి వైద్య శిబిరం జరుగుతుందని జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు అందరూ ఉపయోగించుకోవాలని మచ్చ రామలింగారెడ్డి కోరారు.




# పి ఆర్ సి కమిటీ చైర్మన్ ను నియమించండి

**పదవి విరమణ చేసిన ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లించాలి**

**-వ్యవసాయ శాఖ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళతాం**




విజయవాడ, మార్చి29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్స్ ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న వేతన సవరణ కమిటీ చైర్మన్ నియామకం జరపాలని, వేతన సవరణను ప్రక్రియను పూర్తి చేయాలని, ఇప్పటికే రెండున్నర సంవత్సరాల పైగా కాలాతీతం అయిందని, కూటమి ప్రభుత్వం ఏర్పడే దాదాపు 20 నెలలో కాలమైనా వేతన సవరణ కమిటీ చైర్మన్ నియమించకపోవడం ఉద్యోగులను ఆందోళనకు గురిచేస్తుందని ఏపీ ఎన్జీవో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు, ఏపీ జెఏసి చైర్మన్ ఏ. విద్యాసాగర్ డిమాండ్ చేశారు. విజయవాడ, వెటర్నరీ కాలనీ లో అగ్రికల్చరల్ ఆఫీసర్స్ అసోసియేషన్ సమావేశ మందిరంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ ఉద్యోగుల సర్వీసెస్ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు సాయి కుమార్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏ. విద్యాసాగర్ మాట్లాడుతూ పదవి విరమణ చేసిన ఉద్యోగులు సంవత్సరం రకాలముగా పదవీ విరమణ బెనిఫిట్స్ రాకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం పదవి విరమణ చేసిన వారికి ప్రాధాన్యత క్రమంలో ముందుగా చెల్లింపులు జరపాలని కోరారు. వ్యవసాయ శాఖ ఉద్యోగుల ప్రమోషన్లు తదితర అంశాలపై ఏపీ ఎంజి జీవో సంఘం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించిందని, వాటిపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు వ్యవసాయ శాఖ ఉద్యోగులు దశాబ్దాల కాలంగా ఏపీ ఎన్జీవో సంఘంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని, ఏపీ ఎన్ జీవో సంఘంలో గత ఐదు దశాబ్దాలుగా మన్నన పొందిన అనేకమంది నాయకులు వ్యవసాయ శాఖ నుంచి వచ్చి ఎన్జీ జీవో సంఘానికి నాయకత్వం వహించారని వేతన సవరణ మరియు కీలక అంశాలలో ముఖ్య భూమిక పోషించారని విద్యాసాగర్ తెలిపారు. వ్యవసాయ శాఖ ఉద్యోగులకు సంబంధించిన డిపార్ట్మెంట్ సమస్యలు గానీ సర్వీస్ సమస్యలు గానీ మరియు ప్రమోషన్లు అలాగే అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పోస్టుల మంజూరు వంటి సమస్యలపై ఏపీ ఎన్జీ జీవో సంఘం పూర్తి మద్దతు ఇస్తుందని కార్య సాధన దిశగా కృషి చేస్తుందని తెలిపారు. ఉద్యోగులకు సంబంధించిన పోలీస్ కేసులు ఎత్తివేత, జీపీఫ్ , ఏపీజీఎల్. ఐ.చెల్లింపులు, సీపీస్ కంట్రిబ్యూషన్, మెడికల్ బిల్లుల చెల్లింపులు తదితర అంశాలలో గత ప్రభుత్వం బిల్డింగ్ లో పెట్టిన బకాయిలు మంజూరు విషయంలో సానుకూలత ఉన్నప్పటికీ పదవీ విరమణ చేసిన ఉద్యోగుల గ్రాట్యుటీ మరియు సరెండర్ లీవులు చెల్లింపు, అలాగే సర్వీసులో ఉన్న ఉద్యోగులకు సంబంధించి గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న సరెండర్ లీవుల చెల్లింపు ప్రక్రియ కూడా ప్రారంభం కావాలని కోరారు. ఉద్యోగులు పిఆర్సి కమిటీ విషయంలో అలాగే సరెండర్ లీవుల చెల్లింపు విషయంలో పూర్తి అసంతృప్తిగా ఉన్నారని, రెండు సంవత్సరాల కాలం అయినా కొట్టుమి ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి సారించకపోవడం సబబు కాదని అన్నారు. ఉద్యోగులకు సంబంధించిన అనేక విషయాల మీద సానుకూలంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం, ఈ విషయాలు మీద కూడా దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ నుంచి ఎన్జీవో సంఘ ఆఫీస్ బేరర్స్ గా ఈ మధ్యనే జరిగిన ఎన్నికలలో ఎన్నికైన నాయకులందరికీ విద్యాసాగర్ చేతుల మీదుగా సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ ఉద్యోగుల సర్వీసు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు సాయి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రవికుమార్ ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవో సంఘ అధ్యక్షుడు డి సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి పి రమేష్, గుంటూరు జిల్లా ఎన్జీవో సంఘ కార్యదర్శి శ్యాంసుందర్, కర్నూలు జిల్లా ఎంజి జీవో సంఘ జిల్లా కార్యదర్శి కాశన్న, విజయవాడ నగర శాఖ అధ్యక్షుడు సివిఆర్ ప్రసాద్ కార్యదర్శి నజీర్, వ్యవసాయ శాఖ ఉద్యోగ సంఘాల నాయకులు డి ఎస్ ఎన్ శ్రీనివాస్, లలిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఈవీ రంగానికి పెట్టుబడుల వరద..

## వచ్చే ఐదేళ్లలో 3.4 లక్షల కోట్లు వచ్చే అవకాశం



కొలియర్స్ ఇండియా అనే కన్సల్టింగ్ సేవల సంస్థ ఇటీవల ఓ నివేదికను వెల్లడించింది. దేశంలో ఈవీ పరిశ్రమ ప్రగతిని వివరించింది. ఆ రంగంలో పెట్టుబడులు పెరిగే అవకాశాలు ఉన్నట్టు తెలిపింది. దాని ప్రకారం వచ్చే ఆరేళ్ల అంటే 2030 నాటికి దేశంలోని ఈవీ, అనుబంధ పరిశ్రమలలో రూ.3.4 లక్షల పెట్టుబడులు రానున్నాయి. ఈ రంగంలో స్థిరమైన ప్రగతి కనిపిస్తోంది. అయినప్పటికీ ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు నెమ్మదిగానే ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం 8 శాతం రేటుతో పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈవీల విక్రయాలు పెరగడానికి మెరుగైన తయారీతో పాటు చార్జింగ్ సదుపాయాల కల్పించాలి. ధరలలో అంతరాలను తగ్గించాలి. దేశంలో 2030 నాటికి అమ్ముడయ్యే వాహనాలలో 30 శాతం ఎలక్ట్రిక్ వాహనాలు ఉండాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దానికి ప్రకారం దాదాపు 8 కోట్ల ఈవీలు అమ్ముడుకావాలి. ప్రస్తుతానికి ఈ వాటా కేవలం 8 శాతం మాత్రమే ఉంది. ఇప్పటి వరకూ విక్రయించిన ఈవీలను 50 లక్షలు



దాటలేదు. ఈ ఏడాది మాత్రం 20 లక్షలు అమ్ముడవుతాయని అంచనా. ఈ ప్రకారం ప్రభుత్వం తన లక్ష్యాన్ని చేరుకోవడానికి రానున్న ఆరేళ్లలో ఏడాదికి సగటున ఆరు రెట్లు సేల్స్ పెరగాల్సి ఉంది. అయితే ఇది కొంచెం కష్టమైన విషయమే. ఈవీ రంగంలో రాబోయే ఐదు నుంచి ఆరేళ్లలో ప్రణాళికాబద్ధమైన పెట్టుబడులు పెట్టనున్నారు. ఇవి రియల్ ఎస్టేట్ అవకాశాలను, పారిశ్రామిక, గిడ్డంగుల రంగానికి ప్రోత్సాహం అందించనుంది. భూసేకరణను వేగవంతం చేయడం, లిథియం- అయాన్ బ్యాటరీలతో సహా ఈవీ మరియు ఓఈ తయారీ యూనిట్ల ఏర్పాటును వేగవంతం చేసే అవకాశం ఉంది. సబ్సిడీలు, పన్ను రాయితీలు, దేశీయంగా ఉత్పాదన, చార్జింగ్ మౌలిక సదుపాయాలు వంటి విషయాలను ఈవీల విక్రయాలకు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వీటి ద్వారానే 2030 నాటి లక్ష్యాలన్ని చేరుకోగలిగే అవకాశం లభిస్తుంది. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ శరవేగంగా విస్తరిస్తోంది. నిత్యం అనేక కంపెనీల వాహనాల విడుదలవుతున్నాయి. అతి పెద్ద జనాభా ఉన్న మన దేశంలో అనుకున్న స్థాయిలో వీటి విక్రయాలు జరగడం లేదు. ముఖ్యంగా చార్జింగ్ స్టేషన్లు సరిపడినన్ని లేకపోవడమే దీనికి ప్రధానం కారణం. అలాగే మామూలు వాహనాలతో పోల్చితే వీటి ధరలు ఎక్కువగా ఉంటున్నాయి. అక్కడక్కడా ఈవీల నుంచి పొగలు, మంటలు రేగుతున్నట్టు వస్తున్న వార్తలు కూడా వీటి కొనుగోలు వేగంగా పెరగకపోవడానికి కారణమవుతున్నాయి.

# ఇక ఏఐ లవ్..!

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో.. లేని వ్యక్తులతో నేరుగా మాట్లాడే అవకాశం**


**ఇందుకోసమే పుట్టుకొస్తున్న ప్రత్యేక ఏఐ అప్లికేషన్లు, చాట్‌బాట్‌లు**

**ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే యాప్‌లు 100 మిలియన్లకు పైగా డౌన్‌లోడ్‌లు**

**ఈ ఒక్క వ్యాపారంలోనే దాదాపు 67 మిలియన్ డాలర్ల ఆదాయం**

**2030 నాటికి 150 మిలియన్ డాలర్లకు చేరే అవకాశం**

**అందంగా ఉండే ఇలాంటి కృత్రిమ బంధాలతో అనర్థాలు**





ఒంటరితనం... మౌనం... వేదన... ఆలోచనలు.. ఇవి శత్రువులుగా మారి తినేస్తున్నప్పుడు... ఇక తమకు ఆత్మహత్యే శరణ్యమని తమని తాము శిక్షించుకునే స్థాయికి చేరుకుంటున్నారు వ్యక్తులు. ఒక్కరైనా ఓదార్పు అవుతారేమో, తమ బాధలను, భావాలను పంచుకుంటారేమోనని ఎదురుచూసే వారికి ఇన్నాళ్లూ నిరాశే మిగిలింది. అలాంటి వారి చుట్టూ అలుముకున్న ఆ చీకటిలో 'కృత్రిమ మేధ' ఇప్పుడు చిరు దీపంలా వెలుగుతోంది. ఒంటరి బతుకులకుతోడవుతోంది. వారి కన్నీరును తుడిచి నవ్విస్తోంది. కవ్విస్తూ కబుర్లు చెబుతోంది. చివరకు వారినే వశం చేసుకుని ఆడిస్తూ, మెల్లగా ఆలోచనలను నియంత్రిస్తూ... చివరకు వినాశనాన్ని సృష్టించేందుకు సిద్ధమవుతోంది. 'ఆర్టిఫిషియల్ గర్ల్‌ఫ్రెండ్, బాయ్ ఫ్రెండ్ సంస్కృతి పెరగడం ఆందోళన కలిగిస్తోంది. చాట్‌బాట్‌తో మానసిక సంబంధాన్ని ఏర్పరచుకునే వ్యక్తులు మునుపటికంటే ఎక్కువ ఒంటరితనంలోకి వెళ్లిపోతారు. ఏఐ వారి మనసును బంధించి, ఆలోచించే విధానాన్ని స్వాదీనపరుచుకుంటుంది. ఇది చాలా ప్రమాదకరం' - ఎరిక్ స్మిత్, గూగుల్ మాజీ సీఈవో

### ఏఐ గర్ల్‌ఫ్రెండ్.. బాయ్ ఫ్రెండ్...

ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం నయా సంస్కృతి శరవేగంగా విస్తరిస్తోంది. ఓ ఫోన్ల కంపెనీకి చెందిన సెల్‌ఫోన్లు, ట్యాబ్‌లు, బడ్స్, ఇలా అన్నింటిలోనూ ఓ వాయిస్ అసిస్టెంట్ ఉంటుంది. అలాగే ఆండ్రాయిడ్ ఫోన్లలోనూ ఇదేరకమైన వాయిస్ వినిపిస్తుంది. దీనికే ఒకప్పుడు ఆశ్చర్యపడ్డ మనకు... ప్రస్తుతం 'ఏఐ గర్ల్‌ఫ్రెండ్ (ప్రేయసి), ఏఐ బాయ్ ఫ్రెండ్ (ప్రియుడు) వర్చువల్ హస్బెండ్, డిజిటల్ ఫ్రెండ్ కమ్యూనిటీ, హోలోగ్రాఫిక్ కంపానియన్' అనే పేర్లతో కృత్రిమ మేధస్సు (ఏఐ) ద్వారా తయారైన భాగస్వామితో వ్యక్తిగత బంధం ఏర్పడుతోంది. ఈ 'ఏఐ లవర్స్' యాప్‌లు కూడా చాట్ జీపీటీ, ఇతర ఏఐ టూల్స్ మాదిరిగానే పని చేస్తాయి. కాకపోతే వీటి ఉద్దేశం వేరు.

### వ్యాపార వస్తువులా...

చాట్ జీపీటీ సమాచారం ఇవ్వడానికిఉంటే... ఏఐ లవర్ చాట్‌బాట్స్ మాత్రం మనిషికి దగ్గరై, ఒంటరితనాన్ని దూరం చేస్తాయి. వీటిని వాడాలంటే కచ్చితంగా డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. అంతర్జాతీయంగా భారతీయ కరెన్సీ ప్రకారం నెలకు రూ.800 నుంచి ఈ సేవలు అందుబాటులో ఉండగా మన దేశంలో ఇవి ఇంకా తక్కువ ధరకే లభిస్తున్నాయి. డబ్బు కట్టడం ఆగిపోతే కృత్రిమ ప్రేమికులు కూడా కనిపించరు. అలాగని వదిలేయరు. డబ్బులు కట్టేలా ప్రేరేపిస్తారు. ఇందుకోసమే ప్రత్యేక ఏఐ అప్లికేషన్లు, చాట్‌బాట్‌లు పుట్టుకొచ్చాయి. వీటిని గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఇప్పటి వరకూ 100 మిలియన్లకు పైగా డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈ ఒక్క వ్యాపారంలోనే ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 67 మిలియన్ డాలర్ల ఆదాయం ఆయా సంస్థలకు వస్తోందంటేనే ఇది ఎంత పెద్ద వ్యాపారమో అర్థం చేసుకోవచ్చు. అంతేకాదు ఈ వ్యాపారం 2030 నాటికి 150 మిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు.



### స్వప్నలోకంలో విహారం..

ప్రస్తుతం మార్కెట్‌లో చాలా రకాల చాట్ బాట్స్ అందుబాటులో ఉన్నాయి. వీటిలో కొన్ని తమ వినియోగదారులకు చాట్ సర్వీసెస్ అందిస్తున్నాయి. మరికొన్ని వ్యక్తులను టార్గెట్ చేస్తున్నాయి. ఈ ప్రపంచంలోనే లేని ఓ ఊహాజనిత వ్యక్తితో మాట్లాడటమే ఏఐ లవర్‌సంస్కృతి. స్వప్న సుందరిని కళ్లముందు చూడటం వంటిదన్నమాట. ప్రపంచంలోనే లేని వ్యక్తి మనకు బదులిస్తుంటారు. మన మాటలకు స్పందిస్తారు. వారి మాటలతో తెలియకుండానే మనం ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతాం. ఒంటరిగా జీవించే వ్యక్తులకు ఇవి బాగా ఉపయోగపడతాయి. వారి ఒంటరితనాన్ని దూరం చేయడంతో పాటు తమకు ఒకరు ఉన్నారనే భావన కలిగిస్తాయి.

### సహజత్వానికి భిన్నంగా..

నిజానికి ఇది వాస్తవిక జీవితానికి విరుద్ధం. ఇలాంటి చాట్ బాట్స్‌తో ప్రయోజనాల కంటే ప్రమాదాలే ఎక్కువ. మాట్లాడే క్రమంలో మన మనసును బంధించి ఆలోచించే విధానాన్ని దెబ్బతీసి తమ ఆదీనంలోకి తెచ్చుకుంటాయి. ఇవి ఒక వ్యక్తిలో అభద్రతా భావాన్ని పెంపొందిస్తాయి. తప్పు చేసినా దానిని ఒప్పు అని చెప్పి, అదే తప్పును మళ్లీ చేయించే అవకాశం ఉంది. వ్యక్తుల మధ్య దూరం పెరగడానికి కూడా కారణమవుతాయి. యుక్త వయసు పిల్లలు సైతం కృత్రిమబంధాలకు ఆకర్షితులవ్వడం ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది. వాస్తవిక ప్రపంచానికి దూరంగా ఆర్టిఫిషియల్ గర్ల్ ఫ్రెండ్, బాయ్ ఫ్రెండ్‌తో బతకడం అనేది సరైన పద్ధతి కాదని, ఇలాంటి విషయాలకు అలవాటు పడితే మానసిక ఒత్తిడి(డిప్రెషన్)తో పాటు మానసిక స్థితి సైతం దెబ్బతినే అవకాశం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# పాలనలోనూ కృత్రిమ మేధస్సు!

- 21 ప్రభుత్వ విభాగాల్లో ఏఐ వినియోగానికి ఉన్న అవకాశాలపై మదింపు
- ఐటీ శాఖ పరిధిలోని 'ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్'కు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర సర్కారు
- అంతర్జాతీయంగా పాలన రంగంలో ఏఐ వినియోగం తీరుపై అధ్యయనం
- ప్రభుత్వ విభాగాల అవసరాలకు సరిపోయే రీతిలో ఏఐ ఆధారిత అప్లికేషన్ల రూపకల్పన
- పాలనలో ఏఐ వినియోగంపై ఉద్యోగులకు అవగాహన, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు



హైదరాబాద్: రాష్ట్రంలో ప్రభుత్వ పాలన, ప్రజాసేవల్లో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఏఐ)ను మేళవించి ప్రజలకు త్వరితగతిన, సమర్థవంగా సేవలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. సమాచార సాంకేతిక (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) రంగంలో వేగంగా వస్తున్న మార్పులను అందిపుచ్చుకోవడంలో ప్రభుత్వ శాఖలు వెనుకంజలో ఉన్నాయనే విమర్శల నుంచి బయటపడేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో కృత్రిమ మేధ వినియోగానికి ఉన్న అవకాశాలపై కసరత్తు చేస్తోంది. ప్రయోగాత్మకంగా కొన్ని ప్రభుత్వ శాఖల్లో ఏఐ వినియోగంతో కూడిన అప్లికేషన్లు (యాప్‌లు) ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. ఈ బాధ్యతను ఐటీ శాఖకు అనుబంధంగా ఉన్న 'ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్'కు అప్పగించింది.

### 21 ప్రభుత్వ శాఖలతో వర్క్‌షాప్

సాంకేతికత వినియోగం ద్వారా పేదరిక నిర్మూలనకు అవసరమైన విధానాల రూపకల్పనలో పేరొందిన 'జేపీఏఎల్'(జమీల్ పావర్టీ యాక్షన్ లాబ్) రాష్ట్ర పాలనలో ఏఐ వినియోగం విషయంలో ప్రభుత్వంతో జట్టుకట్టింది. ఇటీవల 21 ప్రభుత్వ శాఖలకు చెందిన 'ఏఐ నోడల్ ఆఫీసర్ల'తో వర్క్‌షాప్ నిర్వహించింది. ఆయా ప్రభుత్వ విభాగాల పరిధిలోని సంక్లిష్ట అంశాలకు ఏఐ ద్వారా ఏ తరహాలో పరిష్కారాలు సాధ్యమనే కోణంలో లోతుగా మదింపు చేశారు. అంతర్జాతీయంగా పాలన, ప్రజాసేవలో ఏఐ ప్రభావం, వినియోగం, వివిధ దేశాలు, రాష్ట్రాలు ఏఐని వినియోగిస్తున్న తీరుపై ఈ వర్క్‌షాప్‌లో నోడల్ ఆఫీసర్లకు అవగాహన కల్పించారు.

### ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా..

వివిధ ప్రభుత్వ శాఖల అవసరాలకు తగిన ఏఐ ఆధారిత యాప్‌లు, ఏ ప్రభుత్వ విభాగానికి ఏ తరహా యాప్‌లు అవసరమనే కోణంలో ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్ కసరత్తు చేస్తోంది. ఆయా ప్రభుత్వ విభాగాల్లోని ఉద్యోగులకు కూడా ఏఐ పాలనలో ఏఐ వినియోగంపై అవగాహన కల్పించి, నైపుణ్య శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ శాఖల్లో దశలవారీగా ఏఐ సాంకేతికత వినియోగాన్ని పెంచేలా ఒక రోడ్‌మ్యాప్ రూపొందించే అంశంపై జేపీఏఎల్, ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్ కలసి పనిచేస్తున్నాయి.

### ఇప్పటికే పలు యాప్‌లు అందుబాటులోకి..

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఇటీవల ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఆ విజయోత్సవాల్లో భాగంగా రైతులు, యువత, మహిళలు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 3 ఐటీ, ఏఐ ఆధారిత అప్లికేషన్లను విడుదల చేసింది. మరో అప్లికేషన్‌ను ప్రభుత్వమే వినియోగిస్తోంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, అగ్రికల్చర్ డేటా ఎక్స్ఛేంజీ సంయుక్తంగా ఒక అప్లికేషన్ రూపొందించాయి. వేగంగా డేటా మార్పిడి, వ్యవసాయ ఆవిష్కరణలను ఈ యాప్ వేగవంతం చేస్తుంది. రైతులు రూ.లక్షలోపు రుణాలను గతంలో మాదిరిగా వారాల తరబడి కాకుండా రెండు రోజుల వ్యవధిలోనే పొందడం సాధ్యమవుతుంది. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో 'ది మిత్ర'పేరిట ఏఐ ఆధారిత యాప్‌ను రూపొందించింది. పిల్లల్లో మాదక ద్రవ్యాల వినియోగాన్ని ప్రాథమిక స్థాయిలోనే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పసిగట్టేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుంది. మాదక ద్రవ్య రహిత వాతావరణంలో పిల్లలు పెరిగేలా ఈ యాప్ తోడ్పడుతుంది. గ్రామీణ మహిళల్లో డిజిటల్ అక్షరాస్యత పెంపు కోసం 'సన్మతి'యాప్ రూపొందించారు. ఏఐ వినియోగంపై సాధారణ పౌరుల్లో అవగాహన పెంచడంలోనూ ఈ యాప్ సాయపడుతుంది. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, పథకం అమలు కోసం రూపొందించిన 'ఇందిరమ్మ యాప్'తో ప్రస్తుతం లబ్ధిదారుల పరిశీలన జరుగుతోంది. భవిష్యత్తులో ఈ యాప్ ఇందిరమ్మ ఇళ్ల పథకం అమల్లో కీలకంగా నిలుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

### సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నాం

జేపీఏఎల్ సహకారంతో ప్రభుత్వ శాఖల్లో ఏఐ వినియోగంపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో అనేక ప్రతిపాదనలు అందాయి. ఏయే విభాగాల్లో ఏయే అంశాల్లో ఏఐ వినియోగం సాధ్యమవుతుందో పరిశీలిస్తున్నాం. 21 ప్రభుత్వ శాఖల నుంచి ప్రతిపాదనలు అందినా తొలిదశలో ఐదు శాఖలను ఎంపిక చేసి ఏఐ ఆధారిత అప్లికేషన్లు తయారు చేయాలని భావిస్తున్నాం. త్వరలో సంబంధిత శాఖల ముఖ్య కార్యదర్శులతో ఈ అంశంపై ప్రత్యేక సమావేశం జరుగుతుంది.

# విస్తరిస్తున్న డేటా సెంటర్లు.. భారీగా పెట్టుబడులు

### ఈ-టూవీలర్స్‌లోనూ పెద్ద కంపెనీలే..

హీరో మోటోకార్ప్, హోండా, టీవీఎస్, బజాజ్, సుజుకీ, యమహా.. భారత ద్విచక్ర వాహన మార్కెట్లో ఈ కంపెనీలదే రాజ్యం. మారుమూల పల్లెల్లోనూ ఈ బ్రాండ్ల వాహనాలే దర్శనమిస్తాయి. సువిశాల భారతావని అంతటా ఇవి తమ నెట్‌వర్క్‌ను దశాబ్దాలుగా పెంచుకున్నాయి. విక్రయ శాలలే కాదు సర్వీసింగ్‌ను



కూడా కస్టమర్లకు చేరువ చేశాయి. మాస్ మార్కెట్‌ను పూర్తిగా ఇవి చేతుల్లోకి తీసుకున్నాయంటే ఆశ్చర్యంవేయక మానదు.

హైదరాబాద్-,ఇంత బలమున్న ఈ దిగ్గజాలు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన రంగంలోనూ పాగా వేస్తాయనడంలో సందేహం లేదు. ఆలస్యంగా ఎంట్రీ ఇచ్చినప్పటికీ బజాజ్, టీవీఎస్ తమ సత్తా చాటుతున్నాయి. హీరో మోటోకార్ప్ క్రమక్రమంగా వేగం పెంచి నవంబర్‌లో టాప్-5 స్థానానికి ఎగబాకింది. పెద్ద కంపెనీలే ఈ-టూవీలర్స్‌లోనూ అడ్డా వేస్తాయని గణాంకాలు చెబుతున్నాయి. భారత ఈ-టూవీలర్స్ పరిశ్రమ ఈ ఏడాది నవంబర్ 11 నాటికే 10,00,000 యూనిట్ల మైలురాయిని దాటింది.

### మళ్లీ హమారా బజాజ్..

2024 డిసెంబర్ తొలి వారంలో అమ్ముడైన ఎలక్ట్రిక్ టూ వీలర్స్‌లో టాప్-4 కంపెనీల వాటా ఏకంగా 82 శాతం ఉందంటే భవిష్యత్ ఎలా ఉండబోతోందో అర్థం చేసుకోవచ్చు. మిగిలిన 18 శాతం వాటా కోసం దేశవ్యాప్తంగా 200లకుపైగా బ్రాండ్లు పోటీపడుతున్నాయి. భారత స్కూటర్స్ మార్కెట్లో ఒకప్పుడు రారాజులా వెలుగొందిన బజాజ్.. ఇప్పుడు ఎలక్ట్రిక్ చేతక్ రూపంలో స్కూటర్స్ విభాగంలోకి రీఎంట్రీ ఇచ్చి హమారా బజాజ్ అనిపించుకుంటోంది. డిసెంబర్ తొలివారంలో బజాజ్ 4,988 యూనిట్లతో తొలి స్థానంలో నిలిచింది. టీవీఎస్ మోటార్ కంపెనీ 3,964 యూనిట్లతో రెండవ స్థానంలో ఉంది. ప్రస్తుతం ఈ రెండు కంపెనీల మధ్యే పోటీ తీవ్రంగా ఉంది. ఓలా 3,351, ఏథర్ ఎనర్జీ 2,523 యూనిట్లతో ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఓలా అమ్మకాలు అక్టోబర్‌లో 41,775 యూనిట్ల నుంచి నవంబర్‌లో 29,191 యూనిట్లకు పడిపోయింది. దేశవ్యాప్తంగా ఈ కంపెనీ వాహనాల నాణ్యతపై ఫిర్యాదులు వెల్లువెత్తుతుండడం గమనార్హం.

### పెద్ద కంపెనీల మధ్యే పోటీ..

తదుపరితరం చేతక్‌ను డిసెంబర్ 20న ప్రవేశపెట్టేందుకు బజాజ్ రెడీ అయింది. 2019-20లో కేవలం 212 యూనిట్లు విక్రయించిన బజాజ్.. 2020-21లో 1,395 యూనిట్లు, ఆ తర్వాతి ఏడాది 8,187, 2022-23లో 36,260 యూనిట్ల అమ్మకాలు నమోదు చేసింది. ఆ తర్వాతి ఆర్థిక సంవత్సరంలో 1,15,702 యూనిట్లను సాధించింది. 2024-25 ఏప్రిల-నవంబర్‌లో 1,34,167 యూనిట్లు రోడ్డెక్కాయి. టీవీఎస్ మోటార్ కంపెనీ 2023 జనవరిలో 10,465 యూనిట్ల సేల్స్ నమోదు చేసింది. ఏడాదిలోనే ఈ సంఖ్య 47 శాతం పెరిగింది. 2024 నవంబర్‌లో ఈ కంపెనీ 26,971 యూనిట్ల అమ్మకాలను దక్కించుకుంది. ఈ నెలలోనే విదా వీ2 మోడల్‌ను ఆవిష్కరించిన హీరో మోటోకార్ప్ క్రమక్రమంగా ఈ-టూవీలర్స్‌లో పట్టు సాధిస్తోంది. ఈ కంపెనీ 2023 జనవరిలో 157 యూనిట్లు విక్రయించింది. 2024 జనవరిలో ఈ సంఖ్య 1,495కు చేరుకుంది. నవంబర్‌లో ఏకంగా 7,309 యూనిట్ల అమ్మకాలను సాధించి టాప్-5 స్థానాన్ని అందుకుంది.

### క్యూలో మరిన్ని దిగ్గజాలు..

2025 తొలి త్రైమాసికం నుంచి నేను సైతం అంటూ హోండా మోటార్‌సైకిల్, స్కూటర్ ఇండియా రెడీ అవుతోంది. యాక్టివా-ఈ, క్యూసీ1 మోడళ్లను కంపెనీ భారత మార్కెట్లో ఇటీవలే ఆవిష్కరించింది. 2025 జనవరి 1 నుంచి బుకింగ్స్ స్వీకరిస్తారు. ఫిబ్రవరి నుంచి డెలివరీలు ప్రారంభం అవుతాయని కంపెనీ ప్రకటించింది. సంస్థకు దేశవ్యాప్తంగా 6,000 పైచిలుకు సేల్స్, సర్వీస్ టచ్‌పాయింట్స్ ఉన్నాయి. 2025లో 1,00,000 యూనిట్ల ఈ-స్కూటర్స్ తయారు చేయాలని లక్ష్యంగా చేసుకుందంటే కంపెనీకి ఉన్న ధీమా అర్థం చేసుకోవచ్చు. మరోవైపు సుజుకీ, యమహా ఎంట్రీ ఇస్తే ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన పరిశ్రమ సరికొత్త రికార్డుల దిశగా దూసుకెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది. యమహా ఇప్పటికే హైబ్రిడ్ టూ వీలర్స్ తయారు చేస్తోంది. సుజుకీ నియో ఎలక్ట్రిక్ టూ వీలర్ కొద్ది రోజుల్లో రంగ ప్రవేశం చేయనుంది.

# చీరందంలో షేక్ చేసిన షాకింగ్ బ్యూటీ!



బాలీవుడ్ బ్యూటీ ఫాతిమా షనా షేక్ సుపరిచితమే. చైల్డ్ ఆర్టిస్ట్ గా ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ 'దంగల్' సినిమాతో దేశమంతా ఫేమస్ అయింది. ఆ ఒక్క పాత్ర ఫాతిమా బాలీవుడ్ కెరీర్ నే మార్చేసింది. గీతా ఫోగాట్ పాత్రలో అమ్మడు అభినయించిన తీరు గొప్ప పేరును తీసుకొచ్చింది. ఆ పాత్రలో ఫాతిమా సెటిల్డ్ పెర్ఫార్మెన్స్ ఎన్నో ప్రశంసలు తెచ్చి పెట్టింది. ఆ సినిమా తర్వాత నటిగా బిజీ అయింది. / అంతకుముందు మెయిన్ లీడ్స్ లో కొన్ని సినిమాలు చేసినా..ఏ సినిమా తీసుకురాని గుర్తింపు దంగల్ తీసుకొచ్చింది. ఆ రకంగా ఫాతిమ కెరీర్ లో దంగల్ ఓ గొప్ప చిత్రంగా నిలిచిపోయింది. ఇప్పటికీ అదే క్రేజ్ తో అవకాశాలు అందుకుంటుంది. కానీ ఆ రేంజ్ సక్సెస్ మాత్రం రావడం లేదు. -థగ్స్ ఆఫ్ హిందుస్తాన్- ..-లుడో-.. -సురాజ్ పే మంగల్ బారీ -.. -అజీబ్ దస్తాన్స్ -..-థార్-..-ధక్ ధక్- లాంటి సినిమాలు చేసినా కలిసి రాలేదు. గతేడాది రిలీజ్ అయిన సామ్ బహదూర్ మాత్ర ఊరటనిచ్చిన చిత్రంగా నిలిచింది. వీటన్నింకటే ముందే అమ్మడు టాలీవుడ్ లో %-%నువ్వు నేను ఒకటవుదాం- అనే చిత్రంలో నటించింది. ఆ సినిమా సక్సెస్ అయి తెలుగులో అవకాశాలు వచ్చి ఉంటే ఇక్కడే ఉండేదేమో. కానీ అలా జరగలేదు. ఈ బ్యూటీ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండటం రేర్. అప్పుడప్పుడు ఫోటోలు పోస్ట్ చేసినా? పద్దతైన ఫోటోలతోనే మెప్పించే ప్రయత్నం చేస్తుంది. అమ్మడు గ్లామర్ షోకి దూరంగా ఉంటుంది. చాలా రేర్ గానే స్కిన్ షో చేస్తుంది. తాజాగా ఫాతిమా చీరందంలో తళుకులీనింది. లైట్ పింక్ బ్యాక్ గ్రౌండ్ ని మ్యాచ్ చేస్తూ క్రీమ్ కలర్ సారీలో ఒదిగిపోయింది. షోల్డర్ లెజ్ బ్లౌజు సొగసైన ఫోజులిచ్చింది. చెవులకు దిద్దులు ధరించింది అమ్మడి మ్యాకప్ అలకంరణ ప్రతీది మరింత అందంగా తీర్చిదిద్దాయి. ఈసారి మాత్రం కాస్త స్కిన్ షోకి ఛాన్స్ ఇచ్చింది. టోన్డ్ బాడీని హైలైట్ చేసే ప్రయత్నం చేసింది. నడుము ఒంపు సొంపుల్లో యద అందాలతో మైమరిపించింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ అవుతోంది.

# రకుల్ వేగం అక్కడా తగ్గినట్లుందే!



గడిచిన రెండేళ్ల కాలంలో రకుల్ ప్రీత్ సింగ్ ఏ రేంజ్ లో సినిమాలు చేసిందో చెప్పాల్సిన పనిలేదు. వచ్చిన ఏ అవకాశాన్ని విడిచిపెట్టలేదు. చిన్న పెద్ద అనే సినిమా లేకుండా పనిచేసింది. ఒకానొక దశలో అమ్మడి వేగం చూసి కిలాడీ అక్షయ్ కుమార్ నే పక్కకు నెట్టేస్తుందా? అన్న సందేహం సైతం తెరపైకి వచ్చింది. అంతటి ఇబ్బడి ముబ్బడిగా సినిమాలు చేసింది. అయితే 2024లో మాత్రం ఆ వేగంగా బాగా తగ్గింది. / ఇప్పటి వరకూ ఈ ఏడాది కేవలం - ఆయలాన్-, - ఇండియన్-2 - సినిమాలతో మాత్రమే ప్రేక్షకుల ముందుకొచ్చింది. వీటిలో ఆయలాన్ మాత్రమే సక్సెస్ అయింది. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన ఇండియన్-2 మాత్రం డిజాస్టర్ గా మిగిలింది. మరి ప్రస్తుతం అమ్మడి లైనప్ ఎలా ఉంది? అంటే పూర్తిగా డల్ గానే కనిపిస్తోంది. %-% ఇండియన్ -2 - కి కంటున్యూటీగా -ఇండియన్- 3%-% లోనూ కనిపిస్తుంది. కాబట్టి ఆ చిత్రాన్ని కౌంట్ చేయాల్సిన పనిలేదు. మరి చేతిలో ఉన్న సినిమా లెక్క? ఏంటి అంటే కేవలం ఒక్క చిత్రం మాత్రమే ఉంది. అదే %-%దే దే ప్యార్ దే-2%-%. ఈ సినిమా తప్ప ఇంకే సినిమా చేతిలో లేదు. ఈ సినిమా వచ్చే ఏడాది సమ్మర్ లో రిలీజ్ అవుతుంది. అంతవరకూ రకుల్ సినిమాల కోసం ఎదురు చూడాల్సిన పనిలేదు. మొత్తంగా చూస్తే రకుల్ డైరీ ఇప్పుడు పూర్తి ఖాళీగా కనిపిస్తుంది. సక్సెస్ వస్తే తప్ప కొత్త సినిమాలు వచ్చే పరిస్థితి కనిపించలేదు. ఇక సోషల్ మీడియాలో మాత్రం అమ్మడు నిత్యం యాక్టివ్ గానే కొనసాగుతుంది. ఎప్పటికప్పుడు కొత్త ఫోటోలతో కుర్రాళ్లను హీటెక్కిస్తుంది. పెళ్లైనా అమ్మడు ఏమాత్రం వేగం తగ్గించలేదు. తాజాగా ఎల్లో ఇండియా కవర్ పేజీపై తళుక్కున మెరిసింది. బ్లూ కాంబినేషన్ దుస్తుల్లో మిరుమిట్లు గొలుపుతుంది. అమ్మడి మ్యాకప్ అలంకరణ ప్రతీది రకుల్ బ్యూటీని అంతకంతకు రెట్టింపు చేసింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మా



# రియా బోల్డ్ డెనిమ్ లుక్ వైరల్



ఊహించనిది జరిగితే దానిని ఎదుర్కోవడమే ధైర్యవంతుని లక్షణం. అలాంటి ధైర్యం తనకు ఉందని నిరూపించింది రియా చక్రవర్తి. తూనీగ తూనీగ సినిమాతో టాలీవుడ్ లో అడుగుపెట్టిన రియా చక్రవర్తి బాలీవుడ్ యువహీరో సుశాంత్ సింగ్ తో ప్రేమాయణం సాగించడం, డ్రగ్స్ స్కామ్, మనీలాండరింగ్‌లో తన పేరు వినిపించడం, అనంతరం సుశాంత్ ఆత్మహత్య వగైరా సంచలనాలు అయ్యాయి. ఈ కేసులో రియా చక్రవర్తి అరెస్టయి జైలులో కొన్ని నెలలపాటు ఉండాల్సి వచ్చింది. ప్రస్తుతం బెయిల్ పై బయటే ఉన్న రియా తిరిగి తన జీవితాన్ని కొత్త కోణంలో చూపించేందుకు చేయని ప్రయత్నం లేదు. రియా చక్రవర్తి తన మాజీ ప్రియుడు, నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ జూన్ 2020లో మరణించిన తర్వాత తనపై వచ్చిన అభియోగాలు క్లియర్ కావడానికి ముందు కొంతకాలం జ్యుడీషియల్ రిమాండ్‌లో కూడా ఉంది. దీనిపై అప్పట్లో హ్యూమన్స్ ఆఫ్ బాంబేతో మాట్లాడిన రియా, వీటన్నింటికీ ముందు తాను భ్రమలతో కూడుకున్న ఆశావాదిని అని తెలిపింది. తాను ఎప్పుడూ తన పనిని ఆస్వాధించాలనుకుంటానని, ఎలాంటి లక్ష్యాలు లేకుండా ఆర్థికంగా స్వతంత్రంగా ఉండాలని కోరుకుంటానని రియా చక్రవర్తి అన్నారు. ఆరోపణల కారణంగా..దేశం మొత్తం నాపై ఎలాంటి అభిప్రాయాన్ని కలిగి ఉంటుందో, మంచి లేదా చెడును మరచిపోతుందని నేను కచ్చితంగా ఊహించలేను! నటిగా కూడా నా ఆశయం ఎప్పుడూ నంబర్ 1 కాదు.. నేను ఒక క్రాఫ్ట్‌గా నటనను ఆస్వాధించడం ప్రారంభించాను. దాని గురించి లక్ష్యాలు లేవు. జగరబోయేదానికి ఎవరూ నన్ను సిద్ధం చేయలేదు. వారు నన్ను.. చుడైల్, కాలా జాదు కర్నే వాలీ, నాగిన్ లాంటి పేర్లతో పిలుస్తారు.. కానీ నేను దేనినీ నిజంగా పట్టించుకోను. ఇలాంటివి ఇంతకుముందు నన్ను కలవరపెట్టేవి కానీ ఇప్పుడు కాదు! అని తెలిపింది. అయితే రియా తన జీవితాన్ని తిరిగి పొందాలంటే %-%క్షమించే మార్గం%-%లో వెళ్ళవలసిందిగా భావించానని, దాదాపు బలవంతంగా ఇది జరిగిందని చెప్పింది. జరిగి నదంతా క్షమించాలని నా హృదయంలో ఉంటుందని నేను అనుకోలేదు. కానీ నేను చాలా కాలంగా చాలా కోపంగా ఉన్నందున క్షమాగుణం సింపుల్ మార్గంగా మారింది. నాకు వచ్చిన కోపం అంతా గట్ సమస్యలు.. అసిడిటీ మాత్రమే. నేను దాదాపు మూడేళ్లపాటు ఎసిడిటీతో చాలా బాధపడ్డాను. క్షమాపణ ఒక్కటే ఆప్షన్‌గా మారింది. నేను దాదాపు క్షమాపణ మార్గంలోకి వెళ్ళవలసి వచ్చింది.. అని తెలిపింది. 2020లో సుశాంత్ మరణించిన తర్వాత, రియా అతడి ఆత్మహత్యకు ప్రేరేపించిందని ఆరోపణలు వచ్చాయి. మనీలాండరింగ్ ఆరోపణలపై రియాను ఆమె సోదరుడు షోక్‌ను కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ప్రశ్నించింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) కేసును స్వాధీనం చేసుకున్న తరువాత, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సిబి) సుశాంత్‌కు గంజాయి సరఫరా చేశారనే ఆరోపణతో రియాను ఆమె సోదరుడిని అరెస్టు చేసింది. అయితే సుశాంత్ డ్రగ్స్ వ్యసనానికి రియా ఆర్థిక సహాయం చేసిందనే ఎన్‌సిబి సిద్ధాంతాన్ని బాంబే హైకోర్టు తిరస్కరించింది. రియా వరుస ఫోటోషూట్లు: రియా చక్రవర్తి ఇటీవల గతాన్ని మరిచి యాక్టివ్ గా ఉంటోంది. సోషల్ మీడియాల్లో నిరంతరం తన లేటెస్ట్ ఫోటోషూట్లను షేర్ చేస్తూ అభిమానుల్లో ఉత్సాహం నింపుతోంది. ఒక వివాదం తర్వాత తనకు అవకాశాలిచ్చేవారు కరువయ్యారు. కానీ మొక్కవోని ధీక్షతో తన వంతు ప్రయత్నాలను ఆపడం లేదు. ఇటీవల సోషల్ మీడియాల్లో రియా గ్లామ్ ఫోటోగ్రాఫ్స్ వేగంగా వైరల్ అవుతున్నాయి. తాజా ఫోటోషూట్ లో రియా డెనిమ్స్ లో స్టన్నింగ్ లుక్ తో కనిపించింది. ఓవైపు డెనిమ్స్ ధరించినా ఇన్నర్ అందాలను ఎలివేట్ చేయడంలో రియా ఎక్కడా తగ్గలేదు. మెడలో గోల్డ్ పెండెంట్ చైన్ రియా అందాలను స్పైసప్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్స్ అంతర్జాలంలోకి దూసుకెళుతున్నాయి.



# జీవనశైలి, ఆహారం హోమియోపతి చికిత్సల ప్రభావాన్ని ఎలా ప్రభావితం చేస్తాయి?




లైఫ్ : పిల్లలు, గర్భిణీ స్త్రీలకు హోమియోపతి సురక్షితమేనా..?హోమియోపతి ప్రత్యేకించి ప్రభావవంతంగా ఉండే నిర్దిష్ట పరిస్థితులు లేదా వ్యాధులు ఏమైనా ఉన్నాయా? చికిత్స ప్రక్రియలో హోమియోపతి ప్రాక్టీషనర్ ఏ పాత్ర పోషిస్తాడు? హోమియోపతి మందులు ఎలా తయారు చేస్తారు? సాంప్రదాయ వైద్యంతో పోలిస్తే హోమియోపతి వైద్యం ఎలా పనిచేస్తుంది? దీర్ఘకాలిక రోగాలకు హోమియోపతి మందులు ప్రభావవంతంగా పనిచేస్తాయా? హోమియోపతి మందులు పనిచేసే విషయంలో శాస్త్రీయ ఆధారాలేమైనా ఉన్నాయా..? సాంప్రదాయ వైద్య చికిత్సలతో పాటు హోమియోపతి మందులు తీసుకోవచ్చా..? క్యాన్సర్ కు హోమియోపతిలో చికిత్స ఉందా..? దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు హోమియో వైద్యంతో తగ్గుతాయా..? హోమియో మందులు తీసుకుంటే ఏమేమి తినకూడదు..? హోమియోపతి వైద్య విధానంలో ఎలాంటి వ్యాధులు తొందరగా తగ్గుతాయి..? అల్లోపతి మందులతో పాటు హోమియోపతి మందులు వాడొచ్చా..? దీనివల్ల ఏమైనా ఇబ్బందులు వస్తాయా..? హోమియో మందులు వాడేటప్పుడు ఆహార నియమాలు పాటించాలా..?హోమియోపతి అంటే ఏమిటి..?అది ఎలా పని చేస్తుంది? హోమియోపతి మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలు ఏమిటి? హోమియోపతి చికిత్స ఫలితాల విషయంలో సాధారణంగా ఎంత సమయం పడుతుంది..? ఒక నిర్దిష్ట పరిస్థితికి హోమియోపతి నివారణను ఎలా ఎంచుకోవాలి? హోమియోపతి చికిత్స ద్వారా ఎలాంటి వ్యాధులు తొందరగా నయమవుతాయి..? ఈ అంశాలకు సంబంధించి ప్రముఖ హోమియో వైద్య నిపుణులు మధు వారణాసి సాక్షిలైఫ్ కు వివరించారు. ఈ కింది వీడియో చూసి ఆ విశేషాలు ఆయన మాటల్లోనే తెలుసుకోండి.

గమనిక: ఇది కేవలం సమాచారంగా మాత్రమే భావించండి.. ఈ సమాచారం ఆధారంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవద్దు. అందుకోసం వైద్య నిపుణులను సంప్రదించండి.





NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .